RNI NO: TEL/TEL/2009/28544

సంపుటి : 18 సంచిక : 155
Vol : 18 Issue : 155



# పీపుల్స్ డైరీ

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, శనివారం 15 ఆగస్టు 2026
Warangal, Saturday 15 August 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts

WANTED
పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859

www.epaper.
peoplesdairynews.com
www.peoplesdairynews.com



# కొత్త లెక్కలు!

## 40 ప్రశ్నలతో జనగణన

- 40 ప్రశ్నలతో జనగణన
- ఈసారి డిజిటల్ సొబగులు
- ఇంటింటా సమాచార సేకరణ
- కులం, ఆధార్, బ్యాంక్ డిటేల్స్ సేకరణ
- ప్రశ్నావళిని రిలీజ్‌చేసిన కేంద్ర హోంశాఖ



పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ: జనాభా లెక్కల సేకరణకు చెందిన ప్రశ్నావళిని కేంద్ర హోంశాఖ రిలీజ్ చేసింది. 2027 జనాభా లెక్కల సేకరణలో భాగంగా 40 ప్రశ్నలు అడగనున్నారు. ఈ నేపథ్యంలో రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ నోటీఫికేషన్ జారీ చేశారు. 1948 జనాభా లెక్కల చట్టం కింద ఆ నోటిఫికేషన్ రిలీజ్ చేశారు. ఇంటింటి సర్వేలో సమాచార సేకరణ కోసం మొత్తం 40 ప్రశ్నలు వేస్తారు. భౌగోళిక, సామాజిక, విద్యా, ఆర్థిక అంశాల వివరాలను ప్రశ్నావళిలో అడగనున్నారు. వ్యక్తి పేరు, ఇంటి యాజమానితో రిలేషన్, లింగం, పుట్టిన తేది, వయసు, మ్యారేజ్ స్టేట్, జీవిత భాగస్వామి పేరు, నేషనాలిటీ లాంటి సమాచారాన్ని సేకరించనున్నారు.

ఇక మతపరమైన అంశాల్లో షెడ్యూల్ కులమా లేక షెడ్యూల్ తెగకు చెందిన వారా అని తెలుసుకోనున్నారు. కులం, తల్లితండ్రులు, వైకల్యం, మాతృభాషతో పాటు ఇతర అంశాలను సేకరిస్తారు. అక్షరాస్యత, డిజిటిల్ లిటిరసీ స్టేటస్ కూడా తెలుసుకుంటారు. కోవిడ్19 టీకా తీసుకున్నారా, ఎన్ని బ్యాంకు అకౌంట్లు ఉన్నాయి, డాక్యుమెంట్ల (మిగతా 2లో...)



# బంగాళాఖాతంలో అలజడి

## ఈనెలలో వరుస అల్పపీడనాలు
## పలు రాష్ట్రాలకు భారీ వర్షసూచన

**పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ :** పసిఫిక్ మహాసముద్రంలో ఈ ఏడాది ఏర్పడిన ఎల్ నినో పరిస్థితుల కారణంగా వర్షాలు లేక అల్లాడుతున్న ప్రజలకు తాజాగా ఓ గుడ్ న్యూస్ అందింది. ఎల్ నినో ప్రభావం త్వరలో పూర్తిస్థాయిలో కనిపిస్తుందన్న అంచనాల నేపథ్యంలో, అంతకంటే ముందే కురవాల్సిన వర్షాలన్నీ ఈ నెలలోనే కురవబోతున్నట్లు వాతావరణ నివేదికలు వెల్లడించాయి. బంగాళాఖాతంలో ఇప్పటికే గర్జన మొదలైందని, ఇది ఆగస్టు నెలలో వరుసగా అల్పపీడనాలకు కారణమవుతుందని అవి అంచనా వేస్తున్నాయి.

(మిగతా 7లో...)

# టార్గెట్ పీపుల్స్‌డైరీ రిపోర్టర్

2లో

- నిజాలు రాసిన ‘పీపుల్స్‌డైరీ’ విలేకరిపై కక్షసాధింపు ధోరణి?
- రెవెన్యూ... పోలీసులు క్కటయ్యారా...!
- పోలీసులను తప్పుదోవ పట్టించేలా రెవెన్యూ తప్పుడు ఫిర్యాదు
- ఆధారాలు లేకుండా వార్త ఎలా రాస్తారంటూ పోలీసుల ప్రశ్నలు...
- ఆల్రెడీ ఆధారాలతోనే కథనం ప్రచురించిన ‘పీపుల్స్‌డైరీ’
- అయినా వార్త కథనంపై పోలీసులకేం సంబంధం...?
- వివరణ ఇవ్వాల్సింది రెవెన్యూ డిపార్ట్‌మెంట్ కదా..

# తహసిల్దార్ కార్యాలయంలో.. కలెక్షన్ల కిం(సిం)గ్

2వ పేజీలో..

- అరాచకాలకు గ్రాండ్ వెల్ కాం
- వాస్తవాలను రాస్తే అక్రమ కేసులు పెట్టే ప్రయత్నం
- వాజేడు రెవెన్యూ శాఖలో అనైతికం
- అధికారుల్లో నిజాయితీ శూన్యం
- ఆ అధికారిపై ఆరా తీస్తున్న ఇంటలిజెన్స్ నిఘా వర్గం
- రెవిన్యూ శాఖ వ్యవహారంపై గిరిజన నాయకులు ఆగ్రహం

# పార్టీ లైన్ దాటితే సహించేది లేదు..

## సీఎం నుంచి కార్యకర్త వరకు అందరికీ ఒకే రూల్
## రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ ఆగ్రహం



**పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్‌లో మరోసారి అంతర్గత విభేదాలు తెరపైకి వచ్చాయి. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చ నీయాంశంగా మారగా.. వాటిపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. పార్టీ క్రమశిక్షణను ఎవరూ ఉల్లంఘించరాదని.. గీత దాటితే ఎంతటి నాయకుడైనా చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు తన దృష్టికి వచ్చాయని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఈ వ్యవహారాన్ని ఏఐసీసీ ఇన్‌చార్జి దృష్టికి తీసుకెళ్లి.. ఆ తర్వాత చేపట్టాల్సిన చర్యలపై చర్చిస్తామని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి నుంచి సాధారణ కార్యకర్త

(మిగతా 2లో...)



# గుడి స్థలానికి గండి.. పార్క్ భూమికి పంగనామం

- ఏకంగా మైసమ్మ గుడి.. పార్కు స్థలానికే ఎసరు..!
- తిరుమల మేడోస్ లేఅవుట్‌లో స్థల వివాదం..
- స్థలం ఎవరి పేరుపై ఉంది..?
- లేఅవుట్‌లో దాని కేటాయింపు ఏమిటి..?
- విక్రయం ఎలా జరిగింది..? రిజిస్ట్రేషన్ జరిగిందా..?
- కొనుగోలుదారులు ఎవరు..?
- విక్రయ లావాదేవీలపై కాలనీవాసుల ఆందోళన
- అధికారులు సమగ్రంగా దర్యాప్తు చేయాలి
- విజ్ఞప్తి చేస్తున్న కాలనీవాసులు

7లో

# కల నిజం చేసిన కలెక్టర్

- ఊరికి కలెక్టర్ పేరు పెట్టుకున్న గిరిజనులు..
- ఎన్నో ఏళ్ల ఆశను నెరవేర్చినందుకు కృతజ్ఞత
- రాజర్షిషా గూడ నామకరణం చేశారు

7లో




# రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట..

## సావర్కర్‌పై వ్యాఖ్యల కేసు కొట్టివేత



పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ : పరువునష్టం కేసులో లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. వినాయక్ దామోదర్ సావర్కర్‌పై గతంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి దాఖలైన క్రిమినల్ పరువునష్టం కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో అంతకుముందు లక్నో కోర్టు జారీ చేసిన సమన్లను కూడా కోర్టు రద్దు చేసింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ షిల్ నాగుతో కూడిన ధర్మాసనం తాజా ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు విచారణకు అవసరమైన అనుమతిని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నుంచి పొందలేదని, అందువల్ల ఇది విచారణార్హం కాదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.


ఈ పిటిషన్‌పై తమ అనుమతి తీసుకున్నట్లు ఎలాంటి ఆధారాలు తమ వద్ద లేదని చెబుతూ ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన వివరణను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలివి. భారత్ జోడో యాత్ర సందర్భంగా 2022, నవంబర్ 17న (మిగతా 2లో...)

# టార్గెట్ 'పీపుల్స్‌డైరీ' రిపోర్టర్...

పీపుల్స్‌డైరీ–
ములుగు ప్రతినిధి/వాజేడు

- రెవెన్యూ... పోలీసులు ఒక్కటయ్యారా...!
- నిజాలు రాసిన 'పీపుల్స్‌డైరీ' విలేకరిపై కక్షసాధింపు ధోరణి?
- పోలీసులను తప్పుదోవ పట్టించేలా రెవెన్యూ తప్పుడు ఫిర్యాదు
- ఆధారాలు లేకుండా వార్త ఎలా రాస్తారంటూ పోలీసుల ప్రశ్నలు...
- ఆల్రెడీ ఆధారాలతోనే కథనం ప్రచురించిన 'పీపుల్స్‌డైరీ'
- అయినా వార్త కథనంపై పోలీసులకేం సంబంధం...?
- వివరణ ఇవాల్సింది రెవెన్యూ డిపార్ట్‌మెంట్ కదా..

తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై 'పీపుల్స్‌డైరీ' దినపత్రికలో ఆధారాలతో వార్తా కథనం ప్రచురిస్తే... ఆ వార్తకు సంబంధిత అధికారులు వివరణ ఇవ్వాల్సిందిపోయి, ఏకంగా విలేకరిపైనే కక్ష సాధింపు ధోరణి అవలంభిస్తున్నారు. ఇందుకు సంబంధించి సదరు రెవెన్యూ అధికారి పోలీసులను తప్పుదోవ పట్టించేలా తప్పుడు ఫిర్యాదు చేయడం... ఈ వ్యవహారంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. తాను చేసిన తప్పులు ఎక్కడ బయటపడుతాయోననే ఫ్రస్టేషన్ లేదా తనపైనే వార్త రాశాడనే కక్షో తెలియదుగానీ సదరు రెవెన్యూ అధికారి విలేకరిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఈ వ్యవహారంలో పోలీసులు సదరు అధికారి చేసిన ఫిర్యాదుపై నిజానిజాలను తేల్చుకోవాల్సింది పోయి వార్త కథనం ఎందుకు రాశారు? ఆధారాలు లేకుండా వార్త ఎలా రాస్తారంటూ తనకు సంబంధంలేని ప్రశ్నల వర్షం కురిపించడం చర్చనీయాంశంగా మారింది. ఆల్రెడీ పకడ్బంధీ ఆధారాలతోనే పత్రికలో కథనం ప్రచురితమైన విషయం అధికారులకు తెలిసిన విషయమే. "పత్రికలో కథనం ఎలా రాస్తారు?" అని అడిగే హక్కు పోలీసులకు లేనప్పటికీ ఇందులో అనవసరంగా తలదూర్చి విలేకరిని ఇబ్బందుల పాలు చేయాలనే కోణం స్పష్టంగా కన్పిస్తోంది. వార్తా కథనాలకు సంబంధించి అనుమానాలుంటే సదరు రెవెన్యూ అధికారులు 'పీపుల్స్‌డైరీ'కి తగిన వివరణ ఇస్తే సరిపోతుంది. కానీ ప్రశ్నించే గొంతును నొక్కాలనే ఉద్దేశంతోనే రెవెన్యూ వారు పోలీసులను వాడుకోవడం ఎంతవరకు సమంజసమో వారికే తెలియాలి.



### తప్పులు చేయనప్పుడు తప్పుదోవ ఎందుకు...?

ఇక ఈ అక్రమాల కథనానికి సంబంధించి సదరు రెవెన్యూ అధికారి ఎలాంటి తప్పులు చేయనప్పుడు భుజాలు తడుముకోవడం ఎందుకు? అనే ప్రశ్న తలెత్తుతోంది. పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేసి విలేకరిని టార్గెట్ చేయడంలోనే అతడి అభిమతం స్పష్టమవుతోంది. ఈ అక్రమ వ్యవహారంతో తనకు సంబంధంలేనప్పుడు అదే విషయాన్ని సూటిగా వివరణ ఇస్తే సరిపోయేదానికి పోలీసులను ముందుంచి విలేకరిని బెదిరించే ప్రయత్నం చేయడంలో ఆంతర్యాన్ని పసిగట్టవచ్చు.

# తహసిల్దార్ కార్యాలయంలో..
# కలెక్షన్ల కిం(సిం)'గ్

- అరాచకాలకు గ్రాండ్ వెల్ కాం
- వాస్తవాలను రాస్తే అక్రమ కేసులు పెట్టే ప్రయత్నం
- వాజేడు రెవెన్యూ శాఖలో అనైతికం
- అధికారుల్లో నిజాయితీ శూన్యం
- ఆ అధికారిపై ఆరా తీస్తున్న ఇంటలిజెన్స్ నిఘా వర్గం
- రెవిన్యూ శాఖ వ్యవహారంపై గిరిజన నాయకులు ఆగ్రహం



**ములుగు ప్రతినిధి–పీపుల్స్ డైరీ :** ప్రజల అవసరాలను అవకాశంగా మార్చుకొని కాసులు కూడగట్టుకుంటూ.. వసూళ్లలో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ.. జిల్లాలోనే అవినీతి ముద్ర వేసుకున్న వాజేడు రెవిన్యూ శాఖలోని ఓ ప్రధాన అధికారి అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని.. ఆ అధికారి అసలు పేరు మార్చి "కలెక్షన్ల కిం(సిం)గ్" అనే నామకరణం చేయాలని ప్రజా సంఘాల వాదనలు వస్తున్నాయి. ఆ వాదనలను నిజం చేసేలా ఆ అధికారి వ్యవహార శైలి ఉందని చెప్పాలి. ఆగస్టు 13న పీపుల్స్ డైరీ దినపత్రికలో "ఏజెన్సీలో తహసిల్దార్ల అవినీతి క్రీడ"అనే శీర్షికతో వెలువడిన కథనానికి రెవెన్యూ శాఖలోని అధికారులు విచారణ చేపడితే వారికి నిజాలు తెలుస్తాయని కాబోలు విలేకరిపై కుట్రపూరితంగా డబ్బులు అడుగుతున్నాడని నింద మోపుతూ అక్రమ కేసులు నమోదు చేసే పాపిష్టి పనికి ఒడి కట్టడం వర్ణనాతీతం అని ప్రజలు మండిపడుతున్నారు.

1/70 చట్టం అమల్లో ఉన్న గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వ భూములపై సర్వాధికారం గిరిజనులదే అని సమతా జడ్జిమెంట్ చెబుతుంది. కానీ గిరిజన చట్టాలపై ఏమాత్రం అవగాహన లేని, బాధ్యత రహితులైన అధికారులను ఏజెన్సీ ప్రాంతాలలో నియమించడంతో 1/70 చట్టం పూర్తిగా కుంటు పడుతుందని అనడంలో ఆశ్చర్యం లేదు. వాజేడు తహసిల్దార్ కార్యాలయంలో ప్రస్తుతం అది కళ్ళకు గట్టినట్లు కనిపిస్తుందని పలువురు విద్యావంతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో అవినీతి చేసిన అధికారులపై వార్తలు రాస్తే ప్రస్తుతం ఉన్న అధికారులకు వస్తున్న బాధ ఏంటి అని సామాన్యుల సైతం ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు చర్యలు చేపడితే గత అధికారుల తప్పిదాలే కాకుండా ప్రస్తుత అధికారుల అవినీతి పనులు ఏమైనా వెలుగు చూస్తాయా? వీరి అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందా? వీరి బాధితులు రోడ్డుపైకి వస్తారా? అనే ఎన్నో ప్రశ్నలు మండలంలో తలెత్తుతున్నాయి.

గత కొంతకాలంగా వాజేడు రెవెన్యూ శాఖలోని కలెక్షన్ కిం(సిం)గ్ గా ముద్ర వేసుకున్న అధికారిపై వస్తున్న ఆరోపణలపై ఇంటెలిజెన్స్ అధికారులు నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. ఆ అధికారి చేస్తున్న వ్యవహారాలపై పెద్ద మొత్తంలో ఫిర్యాదులు వారి దృష్టికి వెళ్లినట్లు, ఆ అధికారిపై గ్రౌండ్ రిపోర్ట్ తయారు చేస్తున్న కూడా విశ్వసనీయ సమాచారం.

### గిరిజన నాయకుల ఆగ్రహం..

"పీపుల్స్ డైరీ"లో కథనం రావడంతో ఆదివాసి సంఘాల నాయకులు స్పందించారు. రెవిన్యూ రికార్డులలోని వాస్తవాలను బయటకు తీయాలని, డిఎస్ చేసిన అధికారి ఎవరని రెవెన్యూ అధికారులను గట్టిగా ప్రశ్నించారు. గిరిజనులకు అన్యాయం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని, గిరిచనేతరుల పట్టాలను రద్దు చేయాలని, లేకుంటే కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. గిరిజనులపై అక్కసు వెళ్లగకుతున్న అధికారులను ఈ ప్రాంతం నుండి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. త్వరలోనే పూర్తి కార్యాచరణతో ఉద్యమం చేపడుతామని "పీపుల్స్ డైరీ" కి తెలిపారు.

సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే జర్నలిస్టులపైనే అధికారులు ఇలాంటి ఆకృత్యాలకు పాల్పడుతున్నారంటే, సామాన్యులపై ఎలాంటి వికృత చేష్టలకు శ్రీకారం చుడతారో ఉన్నతాధికారులే తేల్చాల్సి ఉంది.






ఏజెన్సీలో తహసిల్దార్ల
అవినీతి క్రీడ

- గిరిజనుల సాగు భూముల్లో వేరొకరికి పట్టాలు మంజూరు
- సుమారు 20 ఎకరాల ప్రభుత్వ భూమికి వారసత్వ పట్టాలు జారీ
- బై నంబర్లతో వాజేడులో భారీ కుంభకోణం
- కొంగాల(జి) సర్వే నెం. 109లో గిరిజనుల మొర ఆలకించరా?
- ముత్తారం(జి) 15/1, 15/2, ఎడ్జర్లపల్లి(జెడ్) 91 సర్వే నంబర్లలో ప్రభుత్వ భూమికి పట్టాల సంగతేంటి?
- రెవెన్యూ రికార్డులలో కనిపించని సెటిల్మెంట్ పట్టాలపై ఆరా తీయరా?
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేదంటున్న గిరిజనులు
- తహసిల్దార్ వ్యవహార శైలిపై అనుమానాలు?
- ఏజెన్సీలో 1/70 చట్టాన్ని ఖూనీ చేస్తున్న రెవెన్యూ అధికారులు
- రెవెన్యూ అధికారుల మాయాజాలమే అంటున్న గిరిజన నాయకులు
- ఉన్నతాధికారుల మౌనం గిరిజనులకు శాపంగా మారేనా?

2లో

epaper.peoplesdairynews.com | 13 Aug, 2026 | Page: 1 | Clip ID: C-591250
For more details, visit epaper.peoplesdairynews.com



నిజాయితీకి
'రాం రాం'..
అక్రమాల్లో
రిం(సిం)గ్ మాస్టర్

- అక్రమార్కులను ఆదరిస్తూ.. ఆదివాసులపై అక్కసు
- అడంగల్ పహనీలు, అసైన్మెంట్ పట్టాలు చెల్లవంటూ దబాయింపులు
- సమాచారం అడిగితే బెదిరింపులు
- ఆ తహసిల్దార్ కార్యాలయంలో అతనే బాస్
- తహసిల్దార్ లోపమే అతడికి ఆదాయ మార్గం
- సొమ్ములు స్వా(మి)హా చేసేందుకు అతడితో చేతులు కలిపిన మరో రెవెన్యూ అధికారి
- జిల్లాలో అవినీతి ఆరోపణల్లో ఆ రెవెన్యూ అధికారిదే పై చేయి
- కలెక్టర్ సారూ దృష్టి సారించండి

# రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట..

(మొదటి పేజీ తరువాయి)



మహారాష్ట్రలోని అకోలాలో పర్యటిస్తుండగా రాహుల్ గాంధీ.. సావర్కర్‌పై కొన్ని వ్యాఖ్యలు చేశారు. అయితే, రాహుల్ ఉద్దేశపూర్వకంగా సావర్కర్ గౌరవాన్ని తగ్గించే లక్ష్యంతోనే ఈ వ్యాఖ్యలు చేశారని, ఆయన పరువుకు భంగం కలిగించారని ఆరోపిస్తూ నృపేంద్ర పాండే అనే లాయర్.. రాహుల్‌పై ఫిర్యాదు చేశాడు. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన లక్నో కోర్టు దీనిపై విచారణ జరిపి, రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేసింది. ఈ నోటీసులను సవాల్ చేస్తూ రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ విషయంలో తనపై నమోదైన కేసును కొట్టేయాలని కోరారు.

స్పందించిన సుప్రీంకోర్టు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. దీనికి యూపీ ప్రభుత్వం బదులిస్తూ ఒక అఫిడవిట్ సమర్పించింది. ఈ కేసులో రాహుల్ గాంధీపై 153 ఏ సెక్షన్ ప్రకారం కేసు నమోదైందని, దీనిపై విచారణ జరిపేందుకు అవసరమైన అనుమతుల్ని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నుంచి తీసుకోలేదని సుప్రీంకోర్టు గుర్తించింది. యూపీ ప్రభుత్వం సమర్పించిన అఫిడవిట్‌లో కూడా ఈ వివరణ ఉంది. దీంతో రాహుల్ గాంధీపై నమోదైన పిటిషన్‌పై విచారణకు అర్హత లేదని భావిస్తూ.. సుప్రీంకోర్టు ఈ కేసును కొట్టివేసింది. ఇదే సమయంలో.. స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించిన అంశాల్లో ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దని రాహుల్‌కు సూచించింది.

# పార్టీ లైన్ దాటితే సహించేది లేదు..

(మొదటి పేజీ తరువాయి)



వరకు అందరికీ ఒకే విధమైన రూల్స్ వర్తిస్తాయని తేల్చి చెప్పారు. పార్టీపై బహిరంగంగా విమర్శలు చేయడం క్రమశిక్షణారాహిత్యంగా పరిగణించాల్సి వస్తుందని తీవ్ర హెచ్చరికలు చేశారు.

అయితే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తామనే హామీ ఇచ్చారని జరుగుతున్న ప్రచారంపైనా మహేశ్‌కుమార్ గౌడ్ స్పందించారు. ఎన్నికల సమయంలో ఏదైనా హామీ ఇచ్చి ఉండొచ్చని.. అయితే మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలి అనేది పార్టీ హైకమాండ్ నిర్ణయిస్తుందని తెలిపారు. ప్రతి నాయకుడి కోరికను ఒకేసారి నెరవేర్చడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ఇక పార్టీ, ప్రభుత్వం వేర్వేరు కాదని పేర్కొన్న మహేశ్‌కుమార్ గౌడ్.. సమిష్టి నిర్ణయాలతోనే ముందుకు సాగాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

ఇటీవల ఓ కార్యక్రమంలో మాట్లాడిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ కోసం మొదటి నుంచి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యం దక్కడం లేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతల ఆధిపత్యం పెరగడం వల్ల.. అసలు కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు కూడా గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# కొత్త లెక్కలు

(మొదటి పేజీ తరువాయి)

వివరాలు, మొబైల్ నెంబర్, ఆధార్, ఓటర్ ఐడీ, పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్సు వివరాలు కూడా సేకరించనున్నారు.

లడాక్, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో సెప్టెంబర్ ఒకటి నుంచి 30వ తేదీ వరకు జనాభా లెక్కల సమాచారాన్ని సేకరించనున్నారు. దేశంలోని మిగితా ప్రాంతాల్లో వచ్చే ఏడాది జనాభా లెక్కల సేకరణ జరగనున్నది. జనాభా లెక్కల్లో భాగంగా తొలిసారి కులం వివరాలను సేకరించనున్నారు. గత ఏడాది ఏప్రిల్ 30వ తేదీన ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ కమిటీ భేటీలో కుల వివరాల సేకరణ కూడా చేపట్టాలని నిర్ణయించారు.

యావత్ జనాభా లెక్కల ప్రక్రియ మొత్తం డిజిటల్ విధానంలో జరగనున్నది. తొలి దశలో భాగంగా ఇప్పటి హౌజ్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్ ప్రక్రియ జరుగుతున్నది. సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఆ సమాచారాన్ని సేకరిస్తారు. ఏప్రిల్ 16వ తేదీన ఈ ప్రక్రియ మొదలైంది. దేశవ్యాప్తంగా ఉన్న కట్టడాలు, ఇండ్లు, ఇంటి నిర్మాణాల సమాచారాన్ని ఎన్యుమరేటర్లు సేకరిస్తున్న విషయం తెలిసిందే. జనాభా లెక్కల నిర్వహణ కోసం కేంద్రం సుమారు 11 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది.

# జోక్యం చేసుకోవడానికి వాళ్లెవరు?

'ఇది నాకూ విద్యార్థులకూ మధ్య విషయం'

బీసీఐ నిర్ణయంపై సీజేఐ సూర్య కాంత్ సంచలన వ్యాఖ్యలు

నాల్సార్ విద్యార్థుల నమోదుపై బీసీఐ నిషేధం రద్దు

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** హైదరాబాద్ నాల్సార్ లా వర్సిటీ 2026 గ్రాడ్యుయేట్ విద్యార్థుల నమోదును నిలిపివేస్తూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) జారీ చేసిన ఉత్తర్వులపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ మిశ్రా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల నిరసన హక్కును సమర్థిస్తూ.. తమకు విద్యార్థులకు మధ్య ఉండే విషయంలో జోక్యం చేసుకోవడానికి బీసీఐ ఎవరని ప్రశ్నించారు. సర్వోన్నత న్యాయస్థానం కఠిన వైఖరితో బీసీఐ ఆ వివాదాస్పద ఆదేశాలను వెంటనే ఉపసంహరించుకుంది.

హైదరాబాద్‌లోని ప్రముఖ నాల్సార్ లా విశ్వవిద్యాలయం 2026 గ్రాడ్యుయేట్ విద్యార్థుల నమోదును నిలిపివేస్తూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) జారీ చేసిన ఆదేశాలపై దేశ అత్యున్నత న్యాయస్థానం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసేలా ఉన్న ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సూచిస్తూ.. ఈ విషయంలో అనవసరంగా తలదూర్చవద్దని బీసీఐకి ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) సూర్య కాంత్ మిశ్రా స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. ఇది నాకూ విద్యార్థులకు మధ్య విషయం అని తేల్చి చెప్పారు. దీంతో బీసీఐ ఆ వివాదాస్పద ఆదేశాలను వెంటనే ఉపసంహరించుకుంది.

# మేడ్చల్‌లో ఆక్రమణలపై అధికారుల ఉక్కుపాదం

- కెఎల్ఆర్ ఫేజ్--2లో అక్రమ రేకుల షెడ్ల కూల్చివేత
- ఏసీపీ భాస్కర్, టీపీఎస్ సాయి తేజ ఆధ్వర్యంలో చర్యలు




**మేడ్చల్ ఆగస్టు 14 ( పీపుల్స్ డైరీ):-** మేడ్చల్‌లో రహదారి ఆక్రమణలకు అధికారులు చెక్ పెట్టారు. కెఎల్ఆర్ వెంచర్ ఫేజ్--2లో 60 అడుగుల రహదారి స్థలాన్ని ఆక్రమించి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ రేకుల షెడ్లను అధికారులు కూల్చివేశారు. దీంతో రహదారి స్థలాన్ని ఆక్రమణల నుంచి అధికారులు విముక్తి చేశారు. ఏసీపీ భాస్కర్, టీపీఎస్ సాయి తేజ ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఈ కూల్చివేత చర్యలు చేపట్టారు. ప్రజల రాకపోకలకు, భవిష్యత్ ట్రాఫిక్ అవసరాలకు కేటాయించిన రహదారి స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడాన్ని అధికారులు తీవ్రంగా పరిగణించారు.

### రోడ్డు స్థలం ఆక్రమిస్తే చర్యలు తప్పవు

వెంచర్లలో రహదారుల కోసం కేటాయించిన స్థలాలను కొందరు వ్యక్తులు ఆక్రమించి షెడ్లు, ఇతర నిర్మాణాలు చేపడుతున్నారని అధికారులు తెలిపారు. ఇలాంటి నిర్మాణాల వల్ల భవిష్యత్‌లో రహదారుల విస్తరణకు ఆటంకాలు ఏర్పడటంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు.

### అక్రమ నిర్మాణదారులకు హెచ్చరిక

అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం, ప్రజా రహదారులను ఆక్రమించడం చట్టవిరుద్ధమని అధికారులు స్పష్టం చేశారు. ఇకపై కూడా ఇలాంటి ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలను గుర్తించి నిబంధనల ప్రకారం కూల్చివేత చర్యలు చేపడతామని హెచ్చరించారు. కెఎల్ఆర్ ఫేజ్--2లో చేపట్టిన ఈ చర్యలతో అక్రమ నిర్మాణదారుల్లో ఆందోళన మొదలైంది. రహదారులు, ప్రజా స్థలాలను కాపాడేందుకు అధికారులు ఇదే తరహాలో నిరంతర చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# 350 మీటర్ల జాతీయ పతాకంతో పీవీ పాఠశాల విద్యార్థుల తిరంగా ర్యాలీ

### మేడ్చల్‌లో దేశభక్తి వెల్లువ

**మేడ్చల్, ఆగస్టు 14(పీపుల్స్ డైరీ):-** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ పట్టణంలో పీవీ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా ర్యాలీ దేశభక్తి స్ఫూర్తిని చాటింది. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు సుమారు 350 మీటర్ల పొడవైన జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తూ పట్టణంలోని వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థులు దేశభక్తి నినాదాలు చేశారు. జాతీయ పతాకాన్ని గౌరవిస్తూ, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులకు నివాళులర్పించారు. భారీ జాతీయ పతాకంతో విద్యార్థులు ర్యాలీగా తరలివెళ్లడం స్థానికులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పీవీ పాఠశాల డైరెక్టర్ నరసింహులు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రతి భారతీయుడు ఘనంగా నిర్వహించాలని కోరారు. పాఠశాల డైరెక్టర్ రామేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ పతాకాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, విద్యార్థుల్లో దేశభక్తి భావాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీతో మేడ్చల్ పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందడి ముందుగానే ప్రారంభమైందని పలువురు పేర్కొన్నారు.



# మోటార్ బాగుచేయడానికి వెళ్లి తిరిగిరాని లోకాలకు..

- విద్యుత్ షాక్ తో తండ్రీ కొడుకులు మృతి..
- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విషాదం..

**భూపాలపల్లి ఆగస్ట్ 14 పీపుల్స్ డైరీ..** భూపాలపల్లి: పొలంలో పంట కోసం.. ఉదయాన్నే ఇంటి నుంచి బయలుదేరిన తండ్రీ కొడుకులు తిరిగి రాలేదు. రోడ్ డ్యాం పక్కన ఉన్న తమ పొలంలో మోటార్ ఆగిపోతే సరిచేయడానికి వెళ్లిన వాళ్లు, శాశ్వతంగా కళ్లు మూశారు. ఈ హృదయ విదారక ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కొండంపేట శివారులో చోటుచేసుకుంది.

### సాయంత్రం వెళ్లినోళ్లు.. ఉదయం శవాలై కనిపించారు

కాటారం మండలం గంగారం గ్రామం మార్వాడీపల్లికి చెందిన కట్టెకోల బాపు(50), ఆయన కుమారుడు కట్టెకోల మహేష్ (25)లు ఇద్దరూ కలిసి గురువారం సాయంత్రం కొండంపేట శివారులోని తమ వ్యవసాయ పొలంలో ఉన్న మోటార్ పనిచేయడం లేదని వెళ్లారు. రోడ్ డ్యాం సమీపంలోని పొలంలో మోటార్ సరిచేస్తుండగా



ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యారు. కుమారుడిని కాపాడే క్రమంలో తండ్రి కూడా షాక్‌కు గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. రాత్రంతా ఇంటికి రాకపోవడంతో రైతు కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. శుక్రవారం ఉదయం పొలానికి వెళ్లి చూడగా ఇద్దరూ రక్తపు మడుగులో పడి ఉన్నారు. వెంటనే కొయ్యూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు.

### గ్రామంలో విషాద ఛాయలు..

ఒకే కుటుంబంలో కుటుంబానికి ఆధారంగా ఉన్న తండ్రీ కొడుకులు విగతజీవులు కావడంతో గంగారం గ్రామంలో విషాదం అలుముకుంది. బాపు భార్య, కుమార్తెలు కన్నీరుమున్నీరవుతున్నారు. "ఇంటి పెద్ద దిక్కు పోయింది.. ఇక మా బతుకు ఎలా" అంటూ కుటుంబ సభ్యుల రోదనలు అందరినీ కలచివేస్తున్నాయి. రైతు కుటుంబానికి ఇది తీరని లోటు. పొట్ట కూటి కోసం, పంట కోసం వెళ్లిన చోట ప్రాణాలు పోగొట్టుకోవడంతో ఊరంతా శోకసంద్రంలో మునిగిపోయింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా వ్యవసాయ మోటార్లు, విద్యుత్ పరికరాలు సరిచేసేటప్పుడు విద్యుత్ సరఫరా ఆపివేసి, జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా మేడ్చల్ ఓపెన్ జిమ్‌లు

- మేడ్చల్ ఓపెన్ జిమ్‌లను పట్టించుకోని సార్
- విరిగిన పరికరాలు.. పెరిగిన పిచ్చి మొక్కలు.. రాత్రిళ్లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా
- పట్టించుకోని అధికారులు.. జిమ్‌కు రావాలంటేనే భయపడుతున్న ప్రజలు



**మేడ్చల్ ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ):-** ప్రజల ఆరోగ్యం, శారీరక దారుఢ్యం కోసం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన మేడ్చల్ డివిజన్ ఓపెన్ జిమ్ ప్రస్తుతం నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. లక్షల రూపాయల ప్రజాధనంతో ఏర్పాటు చేసిన ఈ జిమ్ నిర్వహణ లేకపోవడంతో నేడు ప్రజలకు ఉపయోగపడకపోగా, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### జిమ్‌లో విరిగిన పరికరాల దర్శనం



ఓపెన్ జిమ్‌లో ఏర్పాటు చేసిన వ్యాయామ పరికరాల్లో అనేకం విరిగిపోయాయి. మరికొన్ని పరికరాలు పనిచేయక పోవడంతో ప్రజలు వాటిని వినియోగించలేని పరిస్థితి నెలకొంది. పరికరాలకు కనీస మరమ్మతులు కూడా చేపట్టకపోవడంతో జిమ్ ఏర్పాటు చేసిన లక్ష్యం నీరుగారిపోతోందని స్థానికులు అంటున్నారు.

### పిచ్చి మొక్కలతో భయానక వాతావరణం

జిమ్ ప్రాంగణంలో పిచ్చి మొక్కలు, పొదలు విపరీతంగా పెరిగిపోయాయి. శుభ్రత లేకపోవడంతో ఎక్కడి నుంచి విష సర్పాలు, విషపురుగులు వస్తాయోనని ప్రజలు భయపడుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో వ్యాయామం చేసేందుకు వచ్చే మహిళలు, వృద్ధులు, పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### చీకటి పడితే చాలు జిమ్ మద్యం ప్రియులకు అడ్డా?

రాత్రి వేళల్లో ఓపెన్ జిమ్ ప్రాంగణం మద్యం సేవించే వారికి అడ్డాగా మారుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.



పగటి వేళల్లో కాలేజీలకు బంక్ కొట్టే యువత, ప్రేమ జంటలు ఇక్కడికి వస్తుండటంతో కుటుంబాలు, మహిళలు జిమ్ వైపు రావడానికి ఇబ్బందిగా ఉందని చెబుతున్నారు.

### ప్రజాధనం వృథా కాకూడదంటున్న స్థానికులు

ప్రజల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన సదుపాయం ఇలా నిరుపయోగంగా మారడం పట్ల స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే జిమ్ ప్రాంగణాన్ని పూర్తిగా శుభ్రం చేయించి, పిచ్చి మొక్కలు తొలగించి, విరిగిన పరికరాలను మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు. అలాగే రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేలా భద్రతా చర్యలు చేపట్టాలని, అవసరమైతే లైటింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. "ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్.. ప్రజలకే అందుబాటులో ఉండాలి. అధికారులు ఇప్పటికైనా స్పందించి జిమ్‌కు పూర్వ వైభవం తీసుకురావాలి" అని స్థానికులు కోరుతున్నారు.

## వివాహ వేడుకకు ఆర్థిక చేయూత..



**మేడ్చల్ ఆగస్టు 14:-** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని ఆపన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు ఎల్లంపేట్ మున్సిపల్ కౌన్సిలర్ నీరుగంటి శ్రీలత రమేష్ యాదవ్. ఎల్లంపేట్ గ్రామానికి చెందిన పోచయ్య--సద్గుణ దంపతుల కుమార్తె వివాహం సందర్భంగా కుటుంబానికి ₹11,000 ఆర్థిక సహాయం అందించారు. వివాహ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించిన కౌన్సిలర్ శ్రీలత రమేష్ యాదవ్, నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ అవసరాల దృష్ట్యా తన వంతు సహాయంగా ఈ ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ యువ నాయకులు మాసాని శ్రీకాంత్ ముదిరాజ్, ఎల్లంపేట్ గ్రామ మాజీ మహిళా అధ్యక్షురాలు కారింగుల దీపిక పాల్గొన్నారు. ప్రజల సంతోషాల్లో, కష్టాల్లో భాగస్వామ్యం కావడం ద్వారా ప్రజాప్రతినిధులు సామాజిక బాధ్యతను చాటాలని స్థానికులు పేర్కొన్నారు. వివాహ కుటుంబానికి అండగా నిలిచిన కౌన్సిలర్ శ్రీలత రమేష్ యాదవ్‌ను వారు అభినందించారు.

## ఘనంగా బీజేపీ నాయకుడు జాకట ప్రేమ్ దాస్ జన్మదిన వేడుకలు



**మేడ్చల్ ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ):-** బీజేపీ మేడ్చల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎల్లంపేట్ గౌరారం జగన్ గౌడ్ ప్రేమ్ దాస్‌ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రేమ్ దాస్‌కు మంచి ఆరోగ్యం, ఆయురారోగ్యాలు, రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని నాయకులు ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో రాఘవ రెడ్డి, ఎల్లంపేట్ మున్సిపాలిటీ జీఎస్ మహేశ్, వంశీ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, శాంతాన్ గుప్తా, దిలీప్, తిరుమలేశ్, సిద్ధి రాములు గౌడ్ తదితరులు పాల్గొని జాకట ప్రేమ్ దాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## భూభారతి రీసర్వేకు ప్రజలు సహకరించాలి

### 11 గ్రామాల్లో కొనసాగుతున్న భూముల రీసర్వే.. అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ ఆగస్టు 14( పీపుల్స్ డైరీ):-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూభారతి భూముల రీసర్వేలో భాగంగా నిర్వహిస్తున్న రీ సర్వేకు ప్రజలందరూ పూర్తి సహకారం అందించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మేడ్చల్ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న రీసర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో మొత్తం పదకొండు గ్రామాల్లో భూభారతి భూముల రీ సర్వే జరుగుతుందని మేడ్చల్, ఘట్కేసర్, కీసర మండలాలలో 3 గ్రామాల చొప్పున, మూడుచింతల పల్లి, శామీర్ పేట్ మండలాలలో ఒక్కొక్క గ్రామం చొప్పున భూభారతి భూముల రీసర్వేలు జరుగుతున్నాయని తెలిపారు. మేడ్చల్ మండల తహసీల్దారు భూపాల్ భూరీసర్వే వివరాలను అదనపు కలెక్టర్ కు వివరించారు.

## నేడు కమలాపూర్ మెగా రక్తదాన శిబిరం



**కమలాపూర్ ఆగస్టు 15 (పీపుల్స్ డైరీ) :** కమలాపురం మండల పరిధిలో ఆగస్టు 15 నా ప్రణవ్ యువ సైన్యం ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమని పూర్తిస్థాయిలో విజయవంతం చేయడానికి తగిన కార్యచరణ లో భాగంగా ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసాల శ్రీనివాస్ మెగా రక్తదాన శిబిరం కోసం తగు ఏర్పాట్లు చేస్తున్నాడు. అంతేకాకుండా రేపు జరగబోయే మెగా రక్తదాన కార్యక్రమంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెరుమాండ్ల పరశురాములు, వార్డు మెంబర్ గండ సిరి అనిల్, డాక్టర్ మౌటం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పీపుల్స్ డైరీ వార్త నిజమైంది

## విశ్వసనీయ వార్తలకు పీపుల్స్ డైరీ కేరాఫ్ అడ్రస్


కాంగ్రెస్ మండల అధ్యక్ష పీఠం అనిల్ కేనా..?

**చిట్యాల, ఆగస్టు14 (పీపుల్స్ డైరీ) :** పీపుల్స్ డైరీ తెలుగు దినపత్రిక అల్లటప్పు వార్తలు రాయదు. నికార్సైన నిజమైన వార్తలను మాత్రమే పబ్లిష్ చేస్తుంది. అనతి కాలంలోనే పీపుల్స్ డైరీ సంచలన వార్తలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. పీపుల్స్ డైరీ తెలుగు దినపత్రిక ద్వారా ఊహాజనితంగా రాసిన వార్తలు కూడా చాలావరకు నిజమయ్యాయి. అదే కోవలోకి ఈ న్యూస్ వస్తుంది. ఇటీవల పీపుల్స్ డైరీ ద్వారా ఊహాజనితంగా రాసిన వార్త ఈరోజు నిజమైంది. చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీలో మండల అధ్యక్ష పదవిలో మార్పు ఉంటుందని మండల కేంద్రానికి చెందిన దళిత సామాజిక వర్గానికి చెందిన యువ నాయకుడు చిట్యాల టౌన్ మాజీ ఎంపీటీసీ దబ్బేట అనిల్ ను మండల అధ్యక్ష పదవి వరించనున్నట్లు పీపుల్స్ డైరీ తెలుగు దినపత్రికలో గత నెల అనగా జూలై 7 న కాంగ్రెస్ మండల అధ్యక్ష పీఠం అనిల్ కేనా..? అనిల్ పేరు దాదాపు ఖరారు అయినట్లు విశ్వసనీయ సమాచారం అనే టైటిల్ తో ముందస్తుగా వార్త ప్రచురితమైంది. పీపుల్స్ డైరీ తెలుగు దినపత్రిక ముందస్తుగా ఊహించిన విధంగానే గురువారం టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చిట్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దళిత సామాజిక వర్గానికి చెందిన దబ్బేట అనిల్ ను నియమించినట్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నూతన మండల అధ్యక్షులు అనిల్ పీపుల్స్ డైరీ తెలుగు దినపత్రికకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.


# కార్మికుల జీతాలు తగ్గిస్తే భూపాలపల్లి మున్సిపాలిటీ స్తంభిస్తుంది

- 152 మంది కార్మికులకు పాత పద్ధతిలోనే పూర్తి వేతనాలు చెల్లించాలి,
- తక్షణమే సమస్యను పరిష్కరించాలి...
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి



**భూపాలపల్లి ఆగస్ట్ 14 పీపుల్స్ డైరీ..** భూపాలపల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్న 152 మంది కార్మికుల వేతనాలను తగ్గించే చర్యలను బీఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెం.69 ప్రకారం వేతనాలు తగ్గించాలని హైదరాబాద్ నుంచి ఆదేశాలు వచ్చాయని, అయితే కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇటీవల జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 152 మంది కార్మికులకు ఎలాంటి కోతలు లేకుండా పాత పద్ధతిలోనే వేతనాలు చెల్లించాలని ఏకగ్రీవంగా తీర్మానం కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసినప్పటికీ, ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాలను అమలు చేయాల్సిందేనని మున్సిపల్ కమిషనర్ చెప్పడం సమంజసం కాదన్నారు. ప్రజలకు సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వేతనాలను తగ్గించడం ద్వారా వారి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఒక్కో కార్మికుడి వేతనం నుండి సుమారు రూ.1,000 నుంచి రూ.4,900 వరకు కోత పడే పరిస్థితి ఉందని, ఇది కార్మికుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. సంవత్సరాలు గడిచే కొద్దీ నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ బిల్లులు, ఇంటి ఖర్చులు పెరుగుతున్న సమయంలో వేతనాలు పెంచాల్సింది పోయి తగ్గించడం సరియైన పద్ధతి కాదు అని అన్నారు. 14వ తేదీ వచ్చిన ఇప్పటి వరకు కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం దారుణమని, నెలంతా పనిచేసిన కార్మికులు తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవసరమైతే కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానానికి ర్యాటిఫికేషన్ తీసుకుని 152 మంది కార్మికులకు పాత పద్ధతిలోనే పూర్తి వేతనాలు చెల్లించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు చేస్తున్న న్యాయమైన ఆందోళనకు తమ సంపూర్ణ సంఘీభావం ఉంటుందని తెలిపారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా వంటి కీలక సేవలు ప్రభావితమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. కార్మికులే కదా అని తక్కువ అంచనా వేయొద్దు. వారి సమస్యను పరిష్కరించకపోతే మేమంతా కార్మికుల వెనుక నిలబడతామని, అవసరమైతే భూపాలపల్లి మున్సిపాలిటీని స్తంభింపజేసే విధంగా కార్యక్రమాలను ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోనున్న నేపథ్యంలో, ఈరోజు సాయంత్రంలోగా కార్మికుల వేతనాల సమస్యను పరిష్కరించి, పాత పద్ధతిలో పూర్తి జీతాలు చెల్లించేలా ప్రభుత్వం మరియు మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఇటలీ శైలింగ్ పోటీల్లో 13వ స్థానం సాధించిన వంగపల్లి యువకుడు



**కమాలాపూర్ ఆగస్టు 14 ( పీపుల్స్ డైరీ) :** కమాలాపూర్ మండలం వంగపెల్లి గ్రామానికి చెందిన విద్యార్థి ఇటివల ఇటలీలో నిర్వహించిన అంతర్జాతీయ శైలింగ్ పోటీల్లో వంగపెల్లి గ్రామానికి చెందిన దేవరాజు కౌనిక్ వర్ధన్ విశేష ప్రతిభ కనబరిచి పద మూడవవ స్థానంలో నిలిచారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి గ్రామానికి, దేశానికి మంచి పేరు తెచ్చిన కౌనిక్ వర్ధన్‌ను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గౌరవించారు. ఈ సందర్భంగా శనివారం వంగపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కౌనిక్ వర్ధన్‌ను శాలువాతో సన్మానించి, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు వాసాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి, గ్రామ వార్డు సభ్యులు ఎల్కటి అనిల్, ఎల్కటి వనిత అశోక్, గ్రామ సీనియర్ నాయకులు ఆకునూరి సాంబయ్య, చిలువేరి రవీందర్, ఎండీ అంజాద్, ఉడుత సాయికృష్ణ, పెనుకుల ఐలయ్య, మండల నాయకులు పరశురాములు, పుల్ల శోభన్ బాబు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.


# చిత్రాల్లో దేశభక్తి.. విద్యార్థుల సృజనాత్మకతకు వేదిక

- యునిక్ ది స్కూల్‌లో ముత్తూట్ గోల్డ్ లోన్స్ ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీ



**మేడ్చల్ ఆగస్టు 14:-** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముందు విద్యార్థుల్లో దేశభక్తి భావాలను, సృజనాత్మకతను పెంపొందించేలా ఎల్లంపేట మున్సిపాలిటీలోని డబిల్ పూర్ యూనిక్ ది పాఠశాలలో మేడ్చల్ ముత్తూట్ గోల్డ్ లోన్స్ ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీ నిర్వహించారు. ఖఖ+ నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులు ఈ పోటీలో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రతిబింబించే వివిధ అంశాలపై విద్యార్థులు అందంగా చిత్రాలు గీశారు. చిన్నారుల సృజనాత్మక ఆలోచనలు, రంగుల వినియోగం, దేశభక్తిని ప్రతిబింబించే చిత్రాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. పోటీ సందర్భంగా విద్యార్థుల్లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. తరగతుల వారీగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలను ముత్తూట్ గోల్డ్ లోన్స్ ప్రతినిధులు అందజేశారు. విజేతలను అభినందిస్తూ విద్యార్థులు చదువుతో పాటు సృజనాత్మక కార్యక్రమా ల్లోనూ పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం శ్యాంసుందర్ ముత్తూట్ గోల్డ్ లోన్స్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థు ల్లో కళాత్మక నైపుణ్యాలను వెలికితీయడంతో పాటు దేశభక్తి భావాలను పెంపొం దించేందుకు దోహదపడతాయని పాఠశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ. కార్యక్రమంలో ముత్తూట్ గోల్డ్ లోన్స్ బ్రాంచ్ మేనేజర్ మమత, సెకండ్ బ్రాంచ్ మేనేజర్ కీర్తి, సీనియర్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ మహేష్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్మీయతకు అద్దం పట్టిన కాంగ్రెస్ నేతల కలయిక



- నూతన గృహ ప్రవేశంలో వజ్రేష్ జంగయ్య యాదవ్.. జన్మదిన వేడుకల్లో నాయకుల సందడి

**మేడ్చల్, ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ):** మేడ్చల్ కాంగ్రెస్ శ్రేణుల్లో ఆత్మీయత, ఐక్యతను చాటేలా రెండు కార్యక్రమాలు సందడిగా జరిగాయి. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కిష్టాపూర్--పూడూర్ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి భవాని రాఘవేందర్ గౌడ్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ జంగయ్య యాదవ్ పలువురు పార్టీ నాయకులతో కలిసి హాజరయ్యారు.

### నూతన ఇంటికి శుభాకాంక్షలు

నూతన గృహ ప్రవేశం సందర్భంగా భవాని రాఘవేందర్ గౌడ్ కుటుంబ సభ్యులను వజ్రేష్ జంగయ్య యాదవ్ అభినందించారు. నూతన గృహంలో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తల మధ్య ఆత్మీయ వాతావరణం నెలకొంది.

### వెంకటేష్ ముదిరాజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

అనంతరం మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుర్గం వెంకటేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆయనను తోటకూర వజ్రేష్ జంగయ్య యాదవ్ శాలువాతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకులను అభినందించడం అభినందనీయమని కార్యకర్తలు పేర్కొన్నారు.

### భారీగా హాజరైన కాంగ్రెస్ శ్రేణులు

ఈ కార్యక్రమాల్లో 297 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నడికొప్పు నాగరాజు (చాపరాజు) ముదిరాజ్, 298 డివిజన్ అధ్యక్షులు రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, 299 డివిజన్ అధ్యక్షులు గర్నాల సురేందర్ ముదిరాజ్, ఏఎంసీ డైరెక్టర్లు రేగు రాజు కురుమ, మాజీ కౌన్సిలర్లు చీర్ల రమేష్ కురుమ, జాకట దేవరాజ్, కౌడే మహేష్ కురుమ, పెంజర్ల స్వామి యాదవ్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోమారం బాల్ రెడ్డి, నడికొప్పు రంజిత్ ముదిరాజ్, వేముల శ్రీనివాస్ రెడ్డి, దుర్గం వెంకటేష్ ముదిరాజ్, కాలేరు శ్రీకాంత్ వంజరి, చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్, బొక్క రఘుపతి రెడ్డి, చంద్రయ్య గౌడ్, పోచయ్య, వరధా రెడ్డి, చీర్ల ఆకాష్ కురుమ, ఆటో విజయ్, నర్సింగ్ రావుతో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు. నాయకుల ఆత్మీయ కలయికతో ఉత్సాహం: ఒకవైపు నూతన గృహ ప్రవేశంలో శుభాకాంక్షలు.. మరోవైపు సీనియర్ నాయకుడి జన్మదిన వేడుకలు.. ఇలా ఒకే వేదికగా జరిగిన కార్యక్రమాలతో మేడ్చల్ కాంగ్రెస్ శ్రేణుల్లో ఆత్మీయత, ఉత్సాహం వెల్లివిరిసింది.

# నిరుపేద విద్యార్థులకు స్కూలు యూనిఫామ్ వితరణ...!

## -మడిపల్లి గ్రామ యువకుడు మహమ్మద్ రియాజ్ చేయుత



**జమ్మికుంట : అగస్ట్ 14పీపుల్స్ డైరీ.** కొత్తపల్లిలోని గార్డియన్ స్కూల్ లో చదువుతున్న నిరుపేద విద్యార్థులు ముగ్గురికి మడిపల్లి గ్రామ యువకుడు మహమ్మద్ రియాజ్ శుక్రవారం మూడు వేల రూపాయల విలువ చేసే స్కూల్ యూని ఫామ్ కొనివ్వటం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో నిరుపేదలకు సహాయం చేయాలని భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలువాలని కోరుతూ రియాజ్ ను అభినందించారు.

# తహసీల్దార్ సురేఖ కు ఘనంగా జన్మదిన వేడుకలు



**శంకరపట్నం ఆగస్టు : 14 పీపుల్స్ డైరీ :** మండలంలోని తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న సురేఖ జన్మదిన వేడుకలను కార్యాలయంలో శుక్రవారం రోజున తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ సురేఖ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, శంకరపట్నం అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు ఆరేపల్లి ఓదెలు, సర్వేయర్ మనోజ్, కరీంనగర్ జిల్లా తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా జనరల్ సెక్రెటరీ బొజ్జ రవి, నియోజకవర్గ అధ్యక్షులు మెరుగు శ్రీనివాస్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ భద్రయ్య, చల్లూరు రాజ కొమురయ్య, కొయ్యడ సమ్మయ్య, మెరుగు సురేష్, స్వామి, దామెర అశోక్, బొజ్జ వినీత్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నంకు, మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన గ్లోరీనా

## మైనారిటీ కోఆప్షన్ సభ్యురాలిగా గ్లోరినా ఎన్నిక



**హుస్నాబాద్ టౌన్ (పీపుల్స్ డైరీ) ఆగస్టు 14 :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ మైనారిటీ కోఆప్షన్ (క్రిస్టియన్) సభ్యురాలిగా కాతా అలియాస్ మారుపాక గ్లోరినా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో చైర్‌పర్సన్ దండి లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య ప్రత్యేక సమావేశంలో 14 మంది కాంగ్రెస్ కౌన్సిలర్ల మద్దతుతో ఆమె ఎన్నికైనట్లు మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్ ప్రకటించారు గత మే నెలలో మొత్తం నలుగురు కోఆప్షన్ సభ్యులకుగాను ముగ్గురిని ఎన్నుకోగా.. ఒక మైనారిటీ కోఆప్షన్ సభ్యుడి ఎన్నిక వాయిదా పడింది. కౌన్సిలర్ల ఏకాభిప్రాయంతో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కాతా గ్లోరినాను మైనారిటీ కోఆప్షన్ సభ్యురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన ఎన్నికకు సహకరించి మద్దతు తెలిపిన మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, మంత్రి పొన్నం ప్రభాకర్, హుస్నాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డేపల్లి వెంకటరమణకు గ్లోరినా కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ పాలకవర్గ సభ్యులతో కలిసి మైనారిటీల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ రవీందర్, కౌన్సిలర్లు చెన్నబోయిన అనూష, బూరుగులత, పిల్లి తిరుపతి, బొలిశెట్టి రాజు, భూక్య సంపత్ నాయక్, గడిపే సతీష్‌కుమార్, సావుల మంజుల, పూదరి వరప్రసాద్, కేశవేణి రమేష్, బొల్లి శ్రీనివాస్, వైద్యం కిరణ్ ప్రసాద్, గాదెపాక రవీందర్, వాల సుప్రజ, బత్తుల స్వరూప, కోఆప్షన్ సభ్యులు ఎండీ హసన్, భూక్య సరోజన, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

పీపుల్స్ డైరీ
వరంగల్
శనివారం, 15 ఆగస్టు 2026
సంపుటి : 18, సంచిక : 155


# డా.పొలు శంకర్‌కు అంతర్జాతీయ అవారు.. క్రీడా, సామాజిక సేవకు గుర్తింపు

- 'ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్' పురస్కారం
- క్రీడారంగంలో శంకర్‌కు ప్రత్యేక గుర్తింపు
- తోటపల్లి వాసికి అంతర్జాతీయ పురస్కారం

**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) ఆగస్టు 14 :** హుస్నాబాద్ మండలం తోటపల్లి గ్రామానికి చెందిన డా. పొలు శంకర్ సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు క్రీడారంగంలో చేసిన విశేష కృషికి ప్రతిష్ఠాత్మక "ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డ్స్--2026" పురస్కారాన్ని అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆగస్టు 14న హైదరాబాద్ కింగ్‌కోటిలోని తెలంగాణ సరస్వత పరిషత్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. "బెస్ట్ ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అచీవర్స్ అవార్డు" కేటగిరీలో డా. పొలు శంకర్‌కు పురస్కారంతో పాటు ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేశారు. తోటపల్లి గ్రామం నుంచి క్రీడారంగంలో



ప్రత్యేక గుర్తింపు పొందిన డా. పొలు శంకర్ సామాజిక

సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్నారు. క్రీడలు, సేవా కార్యక్రమాల ద్వారా యువతలో ఆరోగ్యం, క్రమశిక్షణ, సేవాభావం, సామాజిక బాధ్యత పెంపొందిం చేందుకు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా డా. పొలు శంకర్ మాట్లాడుతూ తన కృషిని గుర్తించి ప్రతిష్ఠాత్మక అవార్డుతో సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఈ పురస్కారం తనపై మరింత బాధ్యత పెంచిందని, భవిష్యత్తులో క్రీడారంగంతో పాటు సామాజిక సేవలో మరింతగా పనిచేసి ప్రజలకు, యువతకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. డా. పొలు శంకర్‌కు అంతర్జాతీయ స్థాయి పురస్కారం లభించడంపై తోటపల్లి గ్రామ-స్థులు, క్రీడాకారులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# పీఆర్సీ, డీఏ బకాయిలు విడుదల చేయాలి

## సెప్టెంబరు 1 మహాధర్నా విజయవంతం చేయాలి

- పీఆర్టీయూటీఎస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు
- శశిధర్ శర్మ -పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

**అక్కన్నపేట మండలం: (పీపుల్స్ డైరీ) ఆగస్టు 14** ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పీఆర్టీయూటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ శర్మ డిమాండ్ చేశారు. 2026 సంవత్సరానికి సంబంధించిన పీఆర్టీయూటీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అక్కన్నపేట మండలం కేశవాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సభ్యత్వం నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా శశిధర్ శర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం తక్షణమే దృష్టిసారించాలన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయులకు సంబంధించిన పీఆర్సీ బకాయిలు, డీఏ పెండింగ్‌లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు ఎదుర్కొం టున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం పీఆర్టీయూటీఎస్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను కాల యాపన చేయకుండా వెంటనే పరిష్కరించాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం పీఆర్టీయూటీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబరు 1న నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహాధర్నాకు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఐక్యతను చాటాలని కోరారు. ఈ సందర్భంగా కేశవాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పీఆర్టీయూటీఎస్ చేపట్టిన కార్యక్రమాలకు, సెప్టెంబరు 1న నిర్వహించే మహాధర్నాకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా సీనియర్ నాయకులు సంపత్‌రావు, సర్దార్, కిషన్ నాయక్, బాల్‌రెడ్డి, మల్లేశం, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# వీధి వ్యాపారులపై ఆర్థిక భారం తగ్గించేలా జమ్మికుంట మున్సిపల్ కౌన్సిల్ నిర్ణయం




**జమ్మికుంట: అగస్ట్ 14పీపుల్స్ డైరీ :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వీధి వ్యాపారులు మున్సిపాలిటీ అందిస్తున్న పారిశుద్ధ్య, చెత్త సేకరణ మరియు ఇతర ప్రజా సేవలను వినియోగించుకుంటున్న నేపథ్యంలో, వారికి ఎలాంటి అనవసరమైన ఆర్థిక భారం కలగకుండా యూజర్ చార్జీలను నిర్ణయించేందుకు మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేకంగా పరిశీలించింది. తొలుత వీధి వ్యాపారుల నుంచి రోజుకు ₹100, నెలకు ₹3,000, సంవత్సరానికి ₹36,000 చొప్పున యూజర్ చార్జీలు వసూలు చేయాలనే ప్రతిపాదన ఉన్నప్పటికీ, వీధి వ్యాపారుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గౌరవ మున్సిపల్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ మరియు సంబంధిత శానిటేషన్ సిబ్బంది పరస్పరం చర్చించారు. వీధి వ్యాపారులపై ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో యూజర్ చార్జీలను గణనీయంగా తగ్గించాలని కౌన్సిల్ నిర్ణయించింది. మున్సిపల్ కౌన్సిల్ నిర్ణయం మేరకు రోజుకు ₹11 చొప్పున, సంవత్సరానికి ₹4,800 యూజర్ చార్జీగా వసూలు చేయాలని నిర్ణయించడం జరిగింది.

### ప్రతి చెల్లింపుకూ అధికారిక రసీదు

వీధి వ్యాపారులు చెల్లించే ప్రతి రూపాయికి మున్సిపాలిటీ తరఫున అధికారిక రసీదు తప్పనిసరిగా అందజేయబడుతుంది. యూజర్ చార్జీల వసూళ్లు పూర్తిగా పారదర్శకంగా, అధికారిక రసీదుల ద్వారా మాత్రమే నిర్వహించబడతాయి. వీధి వ్యాపారులు మున్సిపాలిటీ అందిస్తున్న పారిశుద్ధ్య, చెత్త సేకరణ మరియు ఇతర ప్రజా సేవలకు సహకరిస్తూ, నిర్ణయించిన యూజర్ చార్జీలను సక్రమంగా చెల్లించాలని కోరుతున్నాము. అదేవిధంగా తమ వ్యాపార ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ జమ్మికుంట పట్టణ పారిశుద్ధ్యం, పరిశుభ్రత మరియు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

### "వీధి వ్యాపారుల అభివృద్ధి -- మున్సిపల్ అభివృద్ధిలో భాగస్వామ్యం"

వీధి వ్యాపారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ కౌన్సిల్ తీసుకున్న ఈ నిర్ణయానికి అందరూ సహకరించాలని కోరుతున్నాము. ప్రజలు, వ్యాపారులు మరియు మున్సిపాలిటీ సమన్వయంతో జమ్మికుంట పట్టణాన్ని మరింత పరిశుభ్రమైన, సుందరమైన మరియు అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అల్లర్లు, గొడవలను ప్రోత్సహించడం సరికాదు

- కౌశిక్‌రెడ్డిని హుజురాబాద్ లో ఉంచకండి.. హైదరాబాద్‌కు తీసుకెళ్లండి: వాసాల రామస్వామి

**జమ్మికుంట అగస్ట్ 14పీపుల్స్ డైరీ.** హుజూరాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్‌బాబు ప్రభుత్వాన్ని, మంత్రులను ఒప్పించి పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్లు తీసుకొస్తున్నారని జమ్మికుంట మండల కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ వాసాల రామస్వామి అన్నారు. ప్రజలకు అవసరమైన పథకాలు, సౌకర్యాల కోసం కృషి చేయాల్సిన సమయంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అల్లర్లు, గొడవలను ప్రోత్సహించడం సరికాదని మండిపడ్డారు. కౌశిక్‌రెడ్డి వల్ల హుజూరాబాద్ ప్రజలు ఏం నేర్చుకోవాలని ఆయన ప్రశ్నించారు. పోలీస్‌స్టేషన్‌లో ఆందోళనలు చేయడం, అధికారులను దూషించడం, రాజకీయ ప్రత్యర్థులపై తీవ్ర వ్యాఖ్యలు చేయడం, మంత్రులు, ముఖ్యమంత్రిపై విమర్శలు చేయడం నేర్చుకావాలా, ఇది అభివృద్ధికి మార్గం కాదన్నారు. ప్రజలకు కావాల్సిన విద్య, వైద్యం, రోడ్లు, ఇళ్లు, సంక్షేమ పథకాలపై ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. "టీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా కళ్లు తెరవాలి. కౌశిక్‌రెడ్డి రాజకీయ విధానాల వల్ల ప్రజలకు ఏం ప్రయోజనం కలుగుతోందో ఆలోచించాలి. ఆయనకు బుద్ధి చెప్పాల్సిన బాధ్యత మీపైనా ఉంది" అని వాసాల రామస్వామి వ్యాఖ్యానించారు. గత ఉపఎన్నికల రాజకీయ పరిణామాలను ప్రస్తావిస్తూ.. ఈటల రాజేందర్, కేసీఆర్ మధ్య రాజకీయ విభేదాల నేపథ్యంలో మూడో వ్యక్తిగా కౌశిక్‌రెడ్డిని హుజూరాబాద్ ప్రజలపై రుద్దారని విమర్శించారు. ఈటల రాజేందర్ హైదరాబాద్‌కు వెళ్లిపో యారని, ఇప్పుడు కౌశిక్‌రెడ్డిని కూడా హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని కేసీఆర్, కేటీఆర్, వినోద్‌కుమార్‌లను కోరారు. "కౌశిక్‌రెడ్డి చేస్తున్న రాజకీయ గొడవలను హుజూరాబాద్ ప్రజలు ఇక భరించే పరిస్థితిలో లేరు. హుజూరాబాద్‌ను అభివృద్ధి బాటలో నడిపించే నాయకత్వం కావాలి. ప్రజల కోసం పనిచేస్తున్న ప్రణవ్‌బాబుకు అండగా నిలిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుంది" అని వాసాల రామస్వామి అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడం, వ్యక్తిగత రాజకీయ విమర్శలకు ప్రాధాన్యం ఇవ్వడం మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని కౌశిక్‌రెడ్డికి ఆయన హితవు పలికారు.



# రాయికల్ గ్రామంలో పురుగుల మందు పిచికారి పై అవగాహన




**సైదాపూర్ ఆగస్టు 14 ( పీపుల్స్ డైరీ ) :** సైదాపూర్ మండలం రాయికల్ గ్రామంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ రైతులకు పురుగుమందుల జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పురుగుమందుల యొక్క సురక్షితమైన మరియు సరైన ఉపయోగం, సిఫార్సు చేయబడిన మోతాదు, లేబుల్ సూచనలు మరియు పురుగుమందుల దరఖాస్తు సమయంలో వ్యక్తిగత రక్షణ సామగ్రి ( పి పి ఈ ) ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యతను కవర్ చేసింది. వావిలి ఆకుల కషాయాల తయారీపై ఆచరణాత్మక ప్రదర్శన నిర్వహించి, వాటి తయారీ విధానాలు, సహజ పంటల రక్షణ విధానాల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అత్యంత ప్రమాదకర పురుగుమందులు హెచ్ హెచ్ పి లు), వాటి నష్టాలు, నివారణ చర్యలు మరియు సురక్షితమైన ప్రత్యామ్నాయాలపై కూడా రైతులకు అవగాహన కల్పించారు. చివరగా, సురక్షితమైన పురుగుమందుల వాడకంపై రైతులకు మరియు సమాజంలో అవగాహన కల్పించడానికి గ్రామంలో హెచ్ హెచ్ పి అవగాహన ర్యాలీ నిర్వహించబడింది మరియు సిఫార్సు చేయబడింది ఎఫ్ ఎఫ్ :దమయంతి ఎఫ్ ఎఫ్ :తిరుపతి ఎఫ్ ఎఫ్ :మమత ఎఫ్ ఎఫ్ సోనీ రైతులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఇక ప్రజావాణి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోనే..

**కమలాపూర్ ఆగష్టు 15 ( పీపుల్స్ డైరీ) :** కమాలాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 17వ తేదీ నుండి ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరవుతారని పేర్కొన్నారు. మండల ప్రజలు తమకున్న సమస్యలపై ప్రతి సోమవారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మండల కార్యాలయానికి వచ్చి, వ్రాతపూర్వకంగా వినతి పత్రాలు సమర్పించి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# అట్టహాసంగా ఆండాళ్ జయంతి..

## దేవరాజ వాహనంలో ఊరేగింపు..



**రేగొండ ఆగస్టు 14 పీపుల్స్ డైరీ..** రేగొండ ..సుప్రసిద్ధ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం లో శ్రీ ఆండాళ్ తిరు నక్షత్ర అమ్మ వారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు..శుక్రవారం రేగొండ మండలం కోటంచ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో శ్రీ ఆండాళ్ తిరునక్షత్రం అమ్మవారి జయంతి సందర్భంగా వేదపండితుల మంత్రోత్సరణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించరు..అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి కుంకుమార్చన, ఓడిబియ్యం, పోసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవరాజ వాహనం పై అమ్మవారిని ప్రతిష్టించి గ్రామంలోని మాడవీధుల్లో ఊరేగించి నివేదన గావించి తీర్థప్రసాద వితరణ గావించారు. స్వామి వారి జయంతి వేడుకలు తిలకించేందుకు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బిళ్ళ శ్రీనివాస్,ఆలయ చైర్మెన్ నాయినేని సంపత్ రావు,అర్చకులు శ్రీనివాసాచార్యులు,బుచ్చమచర్యులు,ఆలయ సిబ్బంది శ్రవణ్,రవివర్మ,సుధాకర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# పలు కాలనీల్లో తిరంగా ర్యాలీ



**కుత్బుల్లాపూర్ :** భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ రంగా శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో రంగారెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు బుర్ర మణికంఠ ఆధ్వర్యంలో రంగారెడ్డి నగర్, చెన్నారెడ్డి నగర్, పంచశీల కాలనీల లో తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా ప్రభారీ ఆలె భాస్కర్, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి,మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రభాకర్,నందనం దివాకర్, రాష్ట్ర మున్సిపల్ సెల్ కన్వీనర్ రావుల శేషగిరి, మేడ్చల్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు శేఖర్ యాదవ్, రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు సంజయ్ గనాటి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గరిగె శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు గరిగె శేఖర్,భారతీయ జనతా పార్టీ డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఇతర పార్టీ నేతలు, బస్తీ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన బ్రైట్ కాన్సెప్ట్ స్కూల్ యాజమాన్యం వినోద్ జాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

# కొంపల్లి మేడ్చల్ ఫ్లైఓవర్ పనులు వేగవంతం చేయాలని డిమాండ్

**కుత్బుల్లాపూర్ :** బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్దిరాములు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, అధికారం లో ఉన్న సమయం లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిత్యం ట్రాఫిక్ తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కరించాలని కోరారు. వెంటనే స్పందించిన కేసిఆర్ బోయినపల్లి నుండి కొంపల్లి మీదుగా మేడ్చల్ వరకు సుమారు 15 కిలోమీటర్స్ మంజూరు చేయించారని,కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నారు దానికి సుమారు 700 కోట్లు మంజూరు చేయించి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారని అధికారం లో ఉన్నప్పుడు శరవేగముగా పనులు జరిగాయని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫ్లై ఓవర్ ప్రాజెక్ట్ పనులు నిలిపివేసినారని, బోయినపల్లి నుండి కొంపల్లి మేడ్చల్ వరకు సుమార్ 750 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ప్రాజెక్టు పనులు నిలిచి పోవడంతో నిత్యం స్కూల్ బస్సులు కాలేజ్ బస్సులు ఐటీ ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని,ఈ పనులు నిలిచి పోయాయిన తర్వాత రోజు ఒక్కటి చొప్పున ప్రమాదాలు జరుగుతున్నాయని చాలామంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారు కావున ఈ సమస్య పరిష్కారం అయ్యే వరకు ఈ ప్రాంత ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని తెలియజేస్తు వారం పది రోజుల తర్వాత పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేస్తామని ప్రభుత్వాలు ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించాలని శ్రీలక్ష్మి ఇన్ఫ్రా కంపెనీ పైన క్రీనాలు కేసు పెట్టండి కొత్త కాంట్రాక్టరు ని నియమించారు ఈ శ్రీ లక్ష్మి ఇన్ఫ్రా సంస్థ మా దగ్గర డబ్బులు లేవని చెప్పి కేంద్రానికి లెటర్ ఇచ్చిన ఈ సంస్థ చేసిన పనులు వేసిన బ్రిజ్ క్వాలిటీ మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.



పీపుల్స్‌డైరీ
వరంగల్
శనివారం, 15 ఆగస్టు 2026
సంపుటి : 18, సంచిక : 155


# సీఎంఆర్ ఐటీలో ఘనంగా 22వ ఓరియంటేషన్ డే

## ఏఐపై పట్టు సాధించాలన్న మల్లారెడ్డి



**హైదరాబాద్ :** కండ్లకోయలోని సీఎంఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీఎంఆర్ఐటీ) లో 2026--27 విద్యా సంవత్సరానికి కొత్తగా చేరిన మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థుల కోసం 22వ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ, సీఎంఆర్ఐటీలో చదివిన పలువురు విద్యార్థులు దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. కొత్త విద్యార్థులు నాలుగేళ్లలో మంచి ప్లేస్‌మెంట్స్ సాధించి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. భవిష్యత్ ఏఐదేనని, విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై పట్టు సాధించాలని సూచించారు. సీఎంఆర్ గ్రూప్ సెక్రటరీ డా. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, తల్లిదండ్రులు నెలకోసారి కళాశాలకు వచ్చి పిల్లల అటెండెన్స్, అకడమిక్ పనితీరును తెలుసుకోవాలని సూచించారు. సీఈఓ అభినవ్ రెడ్డి విద్యార్థులు వినూత్న ఆలోచనలతో స్టార్టప్‌ల వైపు అడుగులు వేయాలని అన్నారు. అతిథులు ప్రతిష్య శర్మ, ప్రతుష్ మెహత ఇన్వెస్కో ఇండియా హెచ్ఆర్ హెడ్ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించాలని సూచించారు. సీఎంఆర్ఐటీ డైరెక్టర్ డా. జంగారెడ్డి కష్టపడి పనిచేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చని, తల్లిదండ్రులు పిల్లలను సవాళ్లను ఎదుర్కొనేలా తీర్చిదిద్దాలని అన్నారు. ఫ్రెష్‌మెన్ ఇంజినీరింగ్ హెచ్ఓడీ డా. రాధాకృష్ణ రెడ్డి విద్యార్థులు పాటించాల్సిన నియమ నిబంధనలు, క్రమశిక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల హెచ్ఓడీలు, డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ అధికారిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలి..



**నారాయణపేట, ఆగస్టు 14 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ గ్రామపంచాయతీ కార్యదర్శి పై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని ధన్వాడ గ్రామానికి చెందిన బాధితులు పి.శ్రీనివాసులు జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆయన కోరారు. శుక్రవారం ధన్వాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన ప్లాటుకు అనుమతులు ఇస్తామని చెప్పి డబ్బులు తీసుకొని నీటి వరకు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆయన వివరించారు. అనుమతులు ఇస్తానని తీసుకున్న డబ్బుల విషయంపై నీటి వరకు రెండు నెలలు గడుస్తున్న అనుమతులు ఇవ్వలేదన్నారు. ఇట్టి విషయంపై నారాయణపేట జిల్లా పంచాయతీరాజ్ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. నారాయణపేట జిల్లా కలెక్టర్ స్పందించి ధన్వాడ గ్రామపంచాయతీ అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయగలరని ఆయన కోరారు. గురువారం నాడు పింఛన్ కోసం పంచాయతీ కార్యదర్శి దగ్గరకు వెళ్లగా తిట్టడం జరిగిందని ఆయన వివరించారు. పంచాయతీ కార్యదర్శి లేనిపోని ఆరోపణలు చేయడం సమంజసం కాదని ఆయన వివరించారు. బాధితులపై తప్పుడు ఫిర్యాదులు చేయడం మానుకోవాలన్నారు. ఇట్టి విషయంపై పేట జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేపట్టిలని నారాయణపేట జిల్లా అధికారులను ఆయన కోరారు. ఇట్టి విషయంపై ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తామని బాధితులు వివరించారు ఈ సమావేశంలో బాధితులు పి. గోపి,అంజమ్మ పి. అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

## వ్యాపారులకు నిబంధనలపై అధికారుల హెచ్చరిక



**ఎండపల్లి:** రైతులకు నాణ్యమైన ఎరువులు నిర్ణీత ధరలకే అందేలా చూడటంతోపాటు అక్రమ విక్రయాలకు అడ్డుకట్ట వేసేందుకు ఎండపల్లి మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను అధికారులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసిల్దార్ ఎడ్ల అనిల్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్ ఆధ్వర్యంలో చేపట్టిన తనిఖీల్లో ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్, పాయింట్ ఆఫ్ సేల్ (పీవోఎస్) మిషన్లలో నమోదైన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. దుకాణాల్లోని భౌతిక నిల్వలకు, రిజిస్టర్లు, పీవోఎస్ లో నమోదైన వివరాలకు తేడాలు ఉంటే సంబంధిత వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు ఎరువులు విక్రయించడం, కృత్రిమ కొరత సృష్టించడం, నిల్వలను దాచిపెట్టడం వంటి చర్యలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి కొనుగోలుపై రైతులకు తప్పనిసరిగా బిల్లు, రశీదు అందించాలని వ్యాపారులకు సూచించారు. ఎరువుల విక్రయాల్లో నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువుల లభ్యత, ధరలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

# మొంథా తుఫాన్ బాధితులకు పరిహారం ఇవ్వాలి

## సీఎం పరకాల పర్యటనలో స్పష్టమైన ప్రకటన చేయాలి



**ఎల్కతుర్తి ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) :** గత ఏడాది మొంథా తుఫాన్ ప్రభావంతో పంటలు నష్టపోయిన ఉమ్మడి హనుమకొండ ఒకరీంనగర్ జిల్లా పరిధిలోని రైతులందరికీ వెంటనే నష్టపరిహారం అందించాలని తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో రైతులు తీవ్రంగా పంట నష్టపోయారని పంటల సాగు కోసం పెట్టిన పెట్టుబడులు కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. పంట నష్టం జరిగిన రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం అందించి అండగా నిలవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరకాలకు వస్తున్న నేపథ్యంలో, ఉమ్మడి వరంగల్ జిల్లా రైతుల పంట నష్టపరిహారం అంశంపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా దృష్టి సారించాలని హింగే భాస్కర్ కోరారు. ఇప్పటికే నిర్వహించిన పంట నష్టం సర్వే వివరాలను సమీక్షించి, అర్హులైన ప్రతి రైతుకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంట నష్టం సర్వేలో అర్హులైన రైతుల పేర్లు నమోదు కాకపోతే వారికి మరోసారి అవకాశం కల్పించాలని, ఎలాంటి వివక్ష లేకుండా నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని అన్నారు. పరిహారం ఎప్పుడు విడుదల చేస్తారనే విషయంపై ముఖ్యమంత్రి పరకాల పర్యటనలో స్పష్టమైన తేదీ ప్రకటించాలని కోరారు. "రైతులు ప్రకృతి వైపరీత్యాలతో పంటలు కోల్పోయి తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి, మొంథా తుఫాన్ నష్టపరిహారాన్ని ఇక ఆలస్యం చేయకుండా రైతుల ఖాతాల్లో జమ చేయాలి. రైతులకు కేవలం హామీలు కాకుండా తక్షణ ఆర్థిక సహాయం అందించాలని హింగే భాస్కర్ అన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రైతు రక్షణ సమితి నిరంతరం రైతుల పక్షాన నిలబడి పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ట్టి కార్యక్రమంలో జిల్లా సలహాదారుడు సోకినే సుధాకర్ రావు. జిల్లా కార్యదర్శి అంబిర్ శ్రీనివాస్. మండల అధ్యక్షుడు కొప్పు తిరుపతి. నాయకులు భాష వేన కుమార్. రాములు రైతులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల పెంపునకు ఏఎక్స్‌ఎల్ ల్యాబ్‌లు

- ప్రాథమిక స్థాయిలోనే పునాది పటిష్ఠం కావాలి
- గొడిశాల, బొమ్మకల్ పాఠశాలల్లో ల్యాబ్‌ల ప్రారంభోత్సవంలో అధికారులు

**సైదాపూర్ ఆగస్టు 14 ( పీపుల్స్ డైరీ ) :** ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల్లో చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉద్దేశించిన ప్రాథమిక అక్షరాస్యతఉసంఖ్యాజ్ఞానం కార్యక్రమంలో భాగంగా స్థానిక పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఏఎక్స్‌ఎల్ ల్యాబ్‌లు అందుబాటులోకి వచ్చాయి. సైదాపూర్ మండల పరిధిలోని గొడిశాల, బొమ్మకల్ ప్రాథమిక పాఠశాలల్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ ఏఎక్స్‌ఎల్ ల్యాబ్‌లను మండల తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో భూక్యా యాదగిరి, ఎంఈఓ కట్టా రవీంద్ర చారి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో మౌలిక అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడానికి ఈ ల్యాబ్‌లు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఏఎక్స్‌ఎల్ ల్యాబ్‌లను ఉపాధ్యాయులు సమర్థవంతంగా వినియో గించుకుని, ప్రతి విద్యార్థి విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.



ఈ కా ర్యక్రమంలో పాఠశాలల ప్రధానో పాధ్యాయులు పాన్యా నాయక్, చిట్టి లక్ష్మారెడ్డి, గొడిశాల సర్పంచ్ జున్నూతుల రాజేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ నాగేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ ఎగ్గోజు లలిత, బొమ్మకల్ సర్పంచ్ వేముల శ్రీకాంత్, ఉప సర్పంచ్ కొంకట పవన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొండాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుండారపు శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తుంగలో..అంగన్‌వాడీ నోటిఫికేషన్‌లో నిబంధనలు

- దుద్దెనపల్లిలో మాదిగ సామాజిక వర్గానికి మొండిచెయ్యి!
- పీడిత వర్గాల ఆవేదన.. జనాభా ప్రాతిపదికన పోస్టులు ఇవ్వాలంటూ హుజూరాబాద్ అధికారులకు వినతి



**సైదాపూర్ ఆగస్టు 14 ( పీపుల్స్ డైరీ ) :** కరీంనగర్ జిల్లా, సైదాపూర్ మండలంలోని దుద్దెనపల్లి గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ నియమకాల కోసం ఇటీవల జారీ చేసిన నోటిఫికేషన్‌లో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కారని, జనాభా ప్రాతిపదికన మాదిగ సామాజిక వర్గానికి రావలసిన పోస్టును తక్కువ జనాభా ఉన్న మాల సామాజిక వర్గానికి కేటాయించి అన్యాయం చేశారని ఆ గ్రామానికి చెందిన ఎస్సీ మాదిగ గ్రూప్-2 కులస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు దుద్దెనపల్లి గ్రామానికి చెందిన పలువురు మహిళలు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం హుజూరాబాద్‌లోని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారికి ఒక వినతి పత్రం సమర్పించారు. అలాగే శుక్రవారం రోజున సైదాపూర్ కొత్త బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వినతి పత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి గత నెల 31న వెలువడిన నోటిఫికేషన్ నెం. ఎ1/1124/2026-27 మేరకు దుద్దెనపల్లి గ్రామానికి ఒక అంగన్‌వాడీ టీచర్ పోస్టు మంజూరైంది. అయితే, ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనల ప్రకారం జనాభా ప్రాతిపదికన పోస్టుల కేటాయింపు జరగాల్సి ఉండగా, అధికారుల వివక్షా పూరిత వైఖరి వల్ల తమ సామాజిక వర్గానికి అన్యాయం జరిగిందని మాదిగ కులస్థులు ఆరోపించారు. గ్రామంలో సుమారు 450 మంది జనాభా కలిగిన తమ ఎస్సీ (మాదిగ) సామాజిక వర్గంలో ఇంటర్ విద్యార్హత కలిగిన స్థానిక మహిళలు 30 మందికి పైగా ఉన్నారని వారు తెలియజేశారు. దీనికి పూర్తి భిన్నంగా, కేవలం 160 మంది జనాభా మాత్రమే ఉన్న మాల సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థికి ఈ నోటిఫికేషన్ ద్వారా పోస్టు కేటాయించడం తీవ్ర అన్యాయమని వారు వాపోయారు. తక్కువ జనాభా ఉన్న వారికి అవకాశం కల్పించడం ద్వారా ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలను, జనాభా నిష్పత్తిని ఉల్లంఘించారని వారు లెటర్లో పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని, ఎక్కువ జనాభా ఉన్న తమ సామాజిక వర్గానికి చెందిన అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేసే విధంగా సవరించిన నోటిఫికేషన్ జారీ చేయాలని దుద్దెనపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్తలు, బాధిత మహిళలు డిమాండ్ చేశారు. అధికారులు సత్వరం స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# శంకరపట్నం పీహెచ్‌సీలో సందడిగా ముగ్గుల పోటీలు



**శంకరపట్నం:ఆగస్టు:14 పీపుల్స్ డైరీ :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శంకరపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం రోజున సిబ్బందికి ముగ్గుల పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ ఆకృతులు, జాతీయ భావాలను ప్రతిబింబించేలా రంగురంగుల ముగ్గులు వేసి తమ సృజనాత్మకతను చాటుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సిబ్బందిలో ఉత్సాహాన్ని పెంపొందిం చడంతో పాటు పరస్పర ఐక్యత, సృజనాత్మకత, దేశభక్తి భావాలను మరింతగా పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విధుల్లో భాగంగా నిత్యం ప్రజలకు సేవలందించే సిబ్బంది ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ఉల్లాసంగా గడపడంతో పాటు పరస్పర స్నేహభావం, సమన్వయం పెరుగుతాయని పేర్కొన్నారు. ముగ్గుల పోటీల్లో సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని ఆకట్టుకునేలా ముగ్గులు వేశారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలను ఎంపిక చేసి, ఆగస్టు 15 న పీహెచ్‌సీలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రత్యేకంగా బహుమతులు అందజేయనున్నట్లు డాక్టర్ శ్రవణ్ కుమార్ తెలిపారు.

# డిఐజి పేరుతో భారీ మోసం.. రూ.23.91లక్షలు స్వాహా

**మేడ్చల్ ఆగస్టు 14 ( పీపుల్స్ డైరీ) :** పోలీస్ శాఖలో ఉన్నతాధికారులతో పరిచయాలు ఉన్నాయని, తాను డిఐజి ఇంటెలిజెన్స్ అధికారినంటూ నమ్మించి పలువురి నుంచి భారీగా డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న దంపతుల వ్యవహారం కీసర పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. పోలీస్ ఉద్యోగాలు, బదిలీలు, ఎస్సై పోస్టులు ఇప్పిస్తామంటూ నమ్మబలికి రెండు కేసుల్లో కలిపి రూ. 23,91,193 వసూలు చేసినట్లు కేసు పత్రాల్లో పేర్కొన్నారు. నాగారం శ్రీనివాస్‌నగర్ కాలనీకి చెందిన అలగోపు శ్రీధర్ అలియాస్ శ్రీధర్ గౌడ్, ఆయన భార్య అలగోపు నందిని అలియాస్ నసీమాలను నిందితులుగా పోలీసులు గుర్తించారు. కీసర పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్లు 822/2026, 823/2026గా కేసులు నమోదయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం.. శ్రీధర్ తాను డీఐజీ, ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్నానని, పోలీస్ శాఖలోని ఉన్నతాధికారులతో పరిచయాలు ఉన్నాయని చెప్పి బాధితులను నమ్మించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆయన భార్య నందిని కూడా ఇదే విధంగా భర్తకు ఉన్నతాధికారులతో పరిచయాలు ఉన్నాయని చెబుతూ బాధితులను నమ్మించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఒక కేసులో ప్రభుత్వ సంబంధిత పనులు చేయిస్తానంటూ డబ్బులు తీసుకున్నట్లు, అనంతరం పలువురి నుంచి యూపీఐ, ఫోన్ పే తదితర మార్గాల్లో నగదు బదిలీ చేయించుకున్నట్లు కేసు పత్రాల్లో ఉంది. ఈ కేసులో రూ. 12,91,193 వసూలైనట్లు పోలీసులు తెలిపారు. మరో కేసులో పోలీస్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ పలువురిని నమ్మించి రూ. 11 లక్షలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

## గతంలోనూ కేసులు

నిందితుడు శ్రీధర్‌పై గతంలోనూ పోలీస్ అధికారినంటూ మోసాలకు పాల్పడినట్లు కేసులు నమోదైనట్లు పోలీసుల పత్రాల్లో పేర్కొన్నారు. గోదావరిఖని టౌన్, చిలకలగూడ పోలీస్ స్టేషన్లలో 2016, 2017 సంవత్సరాల్లో కేసులు నమోదైనట్లు తెలిపారు.



## పోలీసుల హెచ్చరిక

పోలీస్ లేదా ప్రభుత్వ ఉద్యోగాలు, బదిలీలు, ఇతర అధికారిక పనులు చేయిస్తామని చెప్పే వ్యక్తులకు డబ్బులు ఇవ్వవద్దని పోలీసులు ప్రజలను హెచ్చరించారు. ముఖ్యంగా ఉన్నతాధికారులతో పరిచయాలు ఉన్నాయని చెప్పేవారి మాటలను నమ్మే ముందు సంబంధిత అధికారుల ద్వారా ధృవీకరించుకోవాలని సూచించారు. కేసుల దర్యాప్తు మేడ్చల్ జోన్ పోలీస్ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో కొనసాగుతోంది.

# గుడి స్థలానికి గండి పార్కు భూమికి పంగనామం

- ఏకంగా మైసమ్మ గుడి.. పార్కు స్థలానికే ఎసరు..!
- తిరుమల మేడోస్ లేఅవుట్‌లో స్థల వివాదం..
- స్థలం ఎవరి పేరుపై ఉంది..?
- లేఅవుట్‌లో దాని కేటాయింపు ఏమిటి..?
- విక్రయం ఎలా జరిగింది..? రిజిస్ట్రేషన్ జరిగిందా..?
- కొనుగోలుదారులు ఎవరు..?
- విక్రయ లావాదేవీలపై కాలనీవాసుల ఆందోళన
- అధికారులు సమగ్రంగా దర్యాప్తు చేయాలి
- విజ్ఞప్తి చేస్తున్న కాలనీవాసులు

బోడుప్పల్ (పీపుల్స్ డైరీ) : తిరుమల మేడోస్... సాయికృష్ణ లేఅవుట్ పరిధిలో గుడి, పార్కు కోసం కేటాయించిన స్థలాలపై విక్రయ లావాదేవీలు జరిగాయన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఏళ్లుగా స్థానికులు పూజలు నిర్వహిస్తున్న మైసమ్మ గుడి స్థలంతో పాటు పార్కు కోసం కేటాయించిన భూమిని వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగించుకునే ప్రయత్నం జరుగుతోందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

కాలనీవాసుల ఫిర్యాదుతో అధికారులు స్పందించి స్థలం విక్రయించిన వారిపై కేసు నమోదు చేసినట్లు సమాచారం. అయితే కొనుగోలు చేసిన వారు కూడా అదే కాలనీకి చెందినవారేనని స్థానికులు చెబుతుండటంతో.. విక్రేతలపై చర్యలు తీసుకున్నప్పుడు కొనుగోలుదారుల పాత్రపై కూడా సమగ్ర విచారణ ఎందుకు జరగడం లేదని ప్రశ్నిస్తున్నారు.

**లేఅవుట్‌లో గుడి, పార్కు కోసం కేటాయింపు**

కాలనీ లేఅవుట్ పత్రాల్లో గుడి, పార్కు కోసం స్థలాలు కేటాయించినట్లు కాలనీవాసులు చెబుతున్నారు. ఏళ్లుగా స్థానికులు మైసమ్మ గుడిలో పూజలు నిర్వహిస్తున్నారని, అలాంటి స్థలంపై వ్యక్తిగత క్రయవిక్రయాలు ఎలా జరిగాయో తేల్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు. స్థలం ఎవరి పేరుపై ఉంది..? లేఅవుట్‌లో దాని కేటాయింపు ఏమిటి..? విక్రయం ఎలా జరిగింది..? రిజిస్ట్రేషన్ జరిగిందా? కొనుగోలుదారులు ఎవరు..? అనే అంశాలపై అధికారులు సమగ్రంగా దర్యాప్తు చేయాలని కోరుతున్నారు.

**300 గజాలతో మొదలైందా...1,000 గజాల వ్యవహారమా..?**

సుమారు 300 గజాల స్థలం విక్రయ వ్యవహారం బయటకు రావడంతో వివాదం మరింత ముదిరింది. ఈ వ్యవహారాన్ని పెద్దల సమక్షంలో రద్దు చేసుకుంటామని చెప్పినట్లు సమాచారం. అయితే మరో సుమారు 700 గజాల స్థలాన్ని బంధువుల పేర్లపైకి మార్చుకున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. మొత్తం వ్యవహారం సుమారు 1,000 గజాలకు సంబంధించినదా..? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఆరోపణల్లో వాస్తవమెంత అన్నది అధికారిక విచారణలో తేలాల్సి ఉంది.

**అమ్మిన వారిపై కేసు.. కొనుగోలుదారులపై చర్యలెక్కడ..?**

విక్రయించిన వారిపై కేసు నమోదు చేసినట్లు చెబుతున్నప్పటికీ, కొనుగోలుదారుల పాత్రపై కూడా విచారణ జరిపి నిజానిజాలు తేల్చాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. విక్రయ లావాదేవీలో ఇరువర్గాల పాత్రను పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. కొనుగోలుదారులు అదే కాలనీకి చెందినవారైతే.. అక్కడి గుడి,పార్కు స్థలాల గురించి వారికి తెలియదా..? తెలిసే కొనుగోలు చేశారా..? అనే అంశాలను పత్రాలు,సాక్ష్యాలు, లావాదేవీల ఆధారంగా నిర్ధారించాలని కోరుతున్నారు.


**రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా..?**

కొనుగోలుదారులపై చర్యలు తీసుకోకుండా వదిలేయడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయన్న ఆరోపణలు కూడా స్థానికంగా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. వ్యవహారంలో ఎవరైనా రాజకీయంగా జోక్యం చేసుకున్నారా..? చర్యలు ఎందుకు ఒక దశలో నిలిచిపోయాయి..? అనే అంశాలపై ఉన్నతాధికారులు విచారణ జరపాలని కాలనీవాసులు కోరుతున్నారు.


**ఉన్నతస్థాయి విచారణకు డిమాండ్**

మైసమ్మ గుడి,పార్కు స్థలాన్ని పరిరక్షించడంతో పాటు ఈ వ్యవహారం వెనుక ఉన్న పూర్తి వివరాలను వెలుగులోకి తీసుకురావాలని కాలనీవాసులు కోరుతున్నారు. లేఅవుట్ రికార్డులు,స్థల కేటాయింపులు,విక్రయ-కొనుగోలు పత్రాలు,రిజిస్ట్రేషన్ వివరాలు,డబ్బు లావాదేవీలు,మధ్యవర్తుల పాత్ర తదితర అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

"గుడి,పార్కు స్థలాన్ని కాపాడుకునే వరకు వెనక్కి తగ్గేది లేదు. ప్రజల సామూహిక అవసరాలకు కేటాయించిన స్థలాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించుకునే ప్రయత్నాలను అడ్డుకుంటాం"అని కాలనీవాసులు స్పష్టం చేశారు.





**"ఎంతటి వారినైనా వదిలిపెట్టొద్దు"**



బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ

ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ స్పందిస్తూ.. గుడి స్థలాన్ని కబ్జా చేయడం సిగ్గుచేటని అన్నారు. "దేవుడి భూమినే కబ్జా చేస్తున్నారంటే ప్రజల స్థలాలకు రక్షణ లేకుండా పోతుంది. గుడి,పార్కు స్థలాన్ని విక్రయించిన వారితో పాటు కొనుగోలు చేసిన వారిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఎంతటి వారైనా వదిలిపెట్టకుండా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి"అని డిమాండ్ చేశారు.

# కల నిజం చేసిన కలెక్టర్

- ఊరికి కలెక్టర్ పేరు పెట్టుకున్న గిరిజనులు..
- ఎన్నో ఏళ్ల ఆశను నెరవేర్చినందుకు కృతజ్ఞత
- రాజర్షిషా గూడ నామకరణం చేశారు

**పీపుల్స్‌డైరీ-ఆదిలాబాద్ :** వారంతా అడవిని నమ్ముకున్న గిరిజనులు, ఎలాంటి కల్మషం లేని స్వచ్ఛమైన మనసులు. ఒక్కసారి మనిషిని నమ్మితే గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారు. అందులోనూ సాయం చేస్తే ప్రాణం పోయే వరకు గుర్తుపెట్టుకుంటారు. అలాంటి గొప్ప మనసున్న అడవి బిడ్డలకు అండగా నిలిచారు జిల్లా కలెక్టర్. ఎన్నో ఏళ్లుగా కలగా మిగిలిన సొంతింటి కలను నిజం చేసినందుకు ఆయన జీవితంలో మర్చిపోలేని ఓ గొప్ప బహుమతిని ఇచ్చారు. తమ చిరకాల కోరికను తీర్చినందుకు తమ గూడానికే కలెక్టర్ పేరు పెట్టి వినూత్నంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఆదిలాబాద్ రూరల్ మండలం పిప్పల్‌ధరి పంచాయతీ దహిగూడలో గోండు గిరిజనులు నివాసం ఉంటున్నారు. వీరందరికి సొంతిల్లు ఓ కలగా మిగిలింది.. ప్రభుత్వం వీరిని గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది. వీరందరికి ఇళ్లు నిర్మించుకోవడానికి సరైన స్థలం లేకపోవడంతో సొంతిల్లు కలగానే మిగిలిపోతుందని బాధపడ్డారు. వెంటనే వారంతా కలిసి తమ సమస్యను ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషాను కలిసి వివరించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ వారందరి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ భూమిని కేటాయించారు. మొత్తం 17 మంది లబ్ధిదారులకు పట్టాలను అందజేసి వారి సమస్యను పరిష్కరించారు.

అడిగితే కానీ ఏ పనులు జరగని ఈ రోజుల్లో ఆయన అడగకుండానే వీరికి తాగునీటి సదుపాయం సహా ఇతర మౌలిక వసతుల్ని కల్పించారు. ఎన్నో ఏళ్లుగా సొంతిల్లు కలగానే మిగిలిపోతుందని బాధపడుతున్న సమయంలో.. తమ కల నెరవేరడానికి కారణమైన కలెక్టర్ రాజర్షిషాపై ఉన్న ప్రేమ, అబిమానం, గౌరవాన్ని వినూత్నంగా చాటుకున్నారు. గిరిజనులు తమ గ్రామానికి ' రాజర్షిషా గూడ ' అని పేరు పెట్టారు. కలెక్టర్ రాజర్షిషా ఆ ఊరిని సందర్శించారు.. ఆయనకు ఘనంగా స్వాగతం పలికి అతిథి మర్యాదలతో అందరూ కలిసి ఘనంగా సత్కరించారు. 'రాజర్షిషా గూడ' పేరుతో ఉన్న బోర్డుకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.

# చైన్ స్నాచింగ్ కేసు ఛేదనలో ప్రతిభకు గుర్తింపు

### దమ్మపేట ఎస్ఐ రాజేష్ కుమార్‌కు ఎస్పీ ప్రశంసా పత్రం

**దమ్మపేట ఆగస్టు14 (పీపుల్స్ డైరీ) :** బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ కేసుల పరిష్కారంలో నిబద్ధత, ప్రతిభ కనబరిచిన దమ్మపేట ఎస్ఐ బందం రాజేష్ కుమార్‌ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు. ఇటీవల జరిగిన చైన్ స్నాచింగ్ కేసును చాకచక్యంగా ఛేదించి, నిందితులను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించినందుకు ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ఎస్ఐ రాజేష్ కుమార్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

**కేసుల ఛేదనలో నిబద్ధత అభినందనీయం**

ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా కృషి చేయడం, కేసుల పరిష్కారంలో చొరవ చూపడం, విధుల పట్ల నిబద్ధతతో పనిచేయడం అభినందనీయమని ఎస్పీ కొనియాడారు. ఇదే స్ఫూర్తితో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్ఐ రాజేష్ కుమార్‌ను అభినందించారు. ప్రశంసా పత్రం అందుకున్న ఎస్ఐ రాజేష్ కుమార్‌కు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



# బంగాళాఖాతంలో అలజడి

(మొదటి పేజీ తరువాయి)

ఎల్ నినో కారణంగా ఇప్పటికే భారత్ లో రుతుపవనాలు ప్రవేశించినా ముందుకు సాగకుండా చెల్లాచెదురైపోయాయి. ఇప్పుడు బంగాళాఖాతంలో మారుతున్న పరిస్థితుల కారణంగా అవి తిరిగి యాక్టివ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా వరుస అల్పపీడనాలతో రుతుపవనాలకు మంచి ఊతం లభిస్తుందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. యూరోపియన్ సెంటర్ ఫర్ మీడియం-రేంజ్ వెదర్ ఫోర్‌కాస్ట్స్ వర్షపాత అంచనాల ప్రకారం రాబోయే 15 రోజుల్లో దేశంలోని మధ్య, తూర్పు, ఉత్తర ప్రాంతాలలో విస్తారంగా, ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే అవకాశం ఉంది.

దేశంలోని ప్రధాన రుతుపవన ప్రాంతంలో ఎలాంటి భారీ విరామ దశ ఏర్పడే సూచనలు లేనందున, ఈ అంచనా ప్రత్యేకంగా ప్రోత్సాహకరంగా ఉందని వాతావరణ శాస్త్రవేత్తలు చెప్తున్నారు. రుతుపవనాల వర్ష కర్మాగారంగా పిలిచే బంగాళాఖాతం, అసాధారణంగా చురుకుగా ఉంటుందని అంచనా వేశారు. ఇది ఒకదాని తర్వాత ఒకటిగా అనేక అల్పపీడన వ్యవస్థలు ఏర్పడటానికి అనుకూలమైన పరిస్థితులను సృష్టిస్తుందని అంచనా. దీని ప్రభావంతో ఒడిశా, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఈశాన్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాలకు భారీ మొత్తంలో తేమను తీసుకురావచ్చని అంచనా. దీంతో ఆగస్టు చివరి వారాల వరకు కూడా వర్షాలు కురిపించే వ్యవస్థలు నిరంతరాయంగా కొనసాగే అవకాశం ఉందని అంచనా.

# వరంగల్ బార్ధన్ మర్చంట్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం

### సంఘం అభివృద్ధికి కృషి : కోరే వెంకటస్వామి

**వరంగల్ ఆగస్టు 14 (పీపుల్స్‌డైరీ) :** వరంగల్ నగరంలో గల దసరా రోడ్డు కరీమాబాద్‌లోని పరపతి సంఘం భవనంలో శుక్రవారం బార్ధర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి వేద ప్రకాష్, సంయుక్త కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్, కోశాధికారి అల్లి సంపత్, కో ఆప్షన్ నెంబర్ రాయి శెట్టి సత్యనారాయణ అతిథిగా హాజరయ్యారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి ముంజ సాయి బాబా ఒక్కొక్కరితో కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన అధ్యక్షుడు కోరే వెంకటస్వామి సభా అధ్యక్షతన వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ బార్ధన్ సంచులతో అడ్తి వ్యాపారులకు ప్రప్రథమంగా ధాన్యం కొనుగోలుకు బార్ధర్ ఎంతగానో అవసరమని అన్నారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ బార్ధాన్ మార్చంట్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షునిగా నాకు ఈ అవకాశం ఇచ్చిన బార్ధన్ సంఘం గౌరవ సభ్యులందరికీ కృతజ్ఞతలు అని అన్నారు. సంఘం బాధ్యత మాకు ఇచ్చినందుకు ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోరే వెంకటస్వామి ఉపాధ్యక్షుడు చిట్టి మల్ల రవికుమార్ ప్రధాన కార్యదర్శి మంద రమేష్ సహాయ కార్యదర్శి దానం సతీష్ కోశాధికారి పరిమళ విజయ్ కుమార్ ఆర్గనైజర్స్ జంజీరాల మొగిలి కమిటీ మెంబర్స్ కోరే కుమారస్వామి చిరునోముల కృష్ణ సంక సీతారామాంజనేయులు దానం శ్రీను,గోనె రాము, ఆకుతోట రాజు, రమేష్, కడారి కుమార్ మండల నరసింహా రాములు మండల రవి బార్ధాన్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు







# టెన్నిస్‌కు ఊపిరి పోస్తాం..

- ప్రతిభకు ప్రోత్సాహం అందిస్తాం
- ప్యాట్రన్ ఈవీ శ్రీనివాస్, డివైఎస్ఓ ప్రశాంత్

పీపుల్స్‌డైరీ-హనుమకొండ : టెన్నిస్ క్రీడ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తూ, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నిరంతరం కృషి చేస్తానని హనుమకొండ టెన్నిస్ అసోసియేషన్ ప్యాట్రన్ ఈవీ శ్రీనివాస్, డివైఎస్ఓ కొత్త ప్రశాంత్ అన్నారు. 15వ ఆగస్టు సందర్భంగా హనుమకొండ జిల్లా టెన్నిస్ అసోసియేషన్( హెచ్ డిటిఏ ) ఆధ్వర్యంలో హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో వన్‌డే ఇంటర్నల్ టోర్నమెంట్‌ను శుక్రవారం ఉత్సాహంగా నిర్వహించారు.

హనుమకొండ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎర్రగట్టు స్వామి అధ్యక్షతన జరిగిన ఈ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథులుగా అసోసియేషన్ ప్యాట్రన్ ఈవీ శ్రీనివాస్, హనుమకొండ జిల్లా యువజన క్రీడా అధికారి కొత్త ప్రశాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులను అభినందించి, క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు.

టోర్నమెంట్‌లో వివిధ ఏజ్ గ్రూపులకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ముఖ్యంగా 60ం ఏజ్ గ్రూప్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. డాక్టర్ ఎర్రగట్టు స్వామి-కె. రవిచంద్ర జోడీ, కుంజ్ బిహారి-పి. వెంకటేశ్వరరావు జోడీ మధ్య జరిగిన హోరాహోరీ పోరు ఆద్యంతం ఉత్కంఠగా సాగింది.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ హనుమకొండలో టెన్నిస్ క్రీడకు మంచి ఆదరణ ఉందని, మరింత మంది యువత టెన్నిస్ వైపు ఆకర్షితులయ్యేలా భవిష్యత్‌లో మరిన్ని టోర్నమెంట్లు నిర్వహిస్తామని తెలిపారు. విజేతలు, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ డి టి ఏ పాటర్న్ కే రవిచంద్ర, ఉపాధ్యక్షుడు కుంజి బిహారి, పి వెంకటేశ్వరరావు, కోశాధికారి సిరికొండ సుదర్శన్, వెంకటేశ్వర్లు, వినీల్, సాహిత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**విజేతలు వీరే.. :** 60+ ఏజ్ గ్రూపులో..

డబుల్స్ విభాగంలో ప్రథమ స్థానం : ప్రొఫెసర్ డాక్టర్ ఎర్రగట్టు స్వామి, కే రవిచంద్ర జోడి, ద్వితీయ స్థానం : కుంజి బిహారి, పి వెంకటేశ్వరరావు జోడి

**ఓపెన్ గ్రూప్:** డబుల్స్ విభాగంలో ప్రథమ స్థానం : డి.వినీల్ కుమార్, రడం శ్రీనివాస్ జోడి ద్వితీయ స్థానం: డి.ప్రదీప్త, కార్తికేయ జోడి

**సింగిల్స్ విభాగంలో :** ప్రథమ స్థానం : టి సాత్విక్ తిత్వస్థానం,: డి.వినీల్ కుమార్





## అయ్యప్ప స్వామి ఆలయంలో కొలువు తీరిన భక్తులు

**గోవిందరావుపేట, ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) :** తొలి శ్రావణ మాసం శుక్రవారం మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సివిల్ మాట్లాడుతూ శ్రీ చక్ర సహిత నారాయణి మాత అమ్మవారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం అభిషేక కార్యక్రమం అనంత రం, అమ్మ వారికి భక్తులతో, సామూహి క కుంకుమార్చనలు, శ్రీ చక్ర నవావరణ అర్చనలు , పూజా కార్యక్రమాలు నిర్వహించారు, భక్తులుఅధిక సంఖ్యలో పాల్గొని, పూజా కార్యక్రమం అనంతరం, భక్తులకు ఆలయ కమిటీతీర్థ ప్రసాదాలు అందజేశారు,

## ఆగస్టు 31 వరకు ఇంటర్ అడ్మిషన్ల గడువు పెంపు

### ఇంటర్ బోర్డు ఆదేశాలు జారీ

**మట్టెవాడ, ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) :** ఆగస్టు నెల 31వ తేదీ వరకు ఇంటర్ అడ్మిషన్ల గడువు పెంచినట్లు వరంగల్ జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డాక్టర్ జి.శ్రీధర్ సుమన్ తెలిపారు. ఇంటర్ బోర్డు నిర్దేశించిన గడువు ప్రకారం అడ్మిషన్లు ఆగస్టు 15వ తేదీతో ముగిసినది, కానీ ఇంటర్ విద్యార్థుల చేరిక, తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు గడువు తేదీని ఈ నెల 31వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాళ్లు ఆదేశాలను పాటిస్తూ విద్యార్థుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని తెలిపారు. అడ్మిషన్ పొందిన విద్యార్థుల ఫోటో, సంతకం తదితర అన్ని వివరాలను బోర్డ్ వెబ్ సైట్ లో సమర్పించాలని డిఐఈఓ ఆదేశించారు.

## నేటినుంచి ప్రజలకు అందుబాటులోకి కాకతీయ మ్యూజికల్ గార్డెన్

**మట్టెవాడ, ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) :** కాకతీయ మ్యూజికల్ గార్డెన్‌ను ఆగస్టు 15 శనివారం నుంచి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్‌పాయ్ వెల్లడించారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు మార్నింగ్ వాకర్లకు మ్యూజికల్ గార్డెన్ అందుబాటులో ఉంటుందని, ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సాధారణ సందర్శకులు గార్డెన్‌ను సందర్శించవచ్చని ఆమె తెలిపారు. మ్యూజికల్ గార్డెన్ నిర్వహణ, సౌకర్యాల పరిరక్షణ కోసం సందర్శకుల నుంచి కనీస టికెట్ రుసుము వసూలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజూ సాయంత్రం 7.30 గంటలకు మల్టీమీడియా షో, (మ్యూజికల్ షో) నిర్వహించనున్నట్లు తెలిపారు. సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు వినోదాన్ని అందించేలా గార్డెన్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ఆమె చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కుటుంబ సభ్యులతో కలిసి కాకతీయ మ్యూజికల్ గార్డెన్‌ను సందర్శించాలని కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ కోరారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 14 మందికి జరిమాన

**మట్టెవాడ, ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేతారెడ్డి, ట్రాఫిక్ అదనపు డీసీపీ ఆర్.ప్రభాకర్‌రావు, ట్రాఫిక్ ఏసిపి టి.సత్యనారాయణ పర్యవేక్షణలో డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 15 మంది వ్యక్తులను వరంగల్ సెకండ్ క్లాస్ కోర్టు 3వ స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ అంకేశ్వరపు కమలాకర్ ఎదుట హాజరుపరచగా నవాబుపేటకు చెందిన మట్వాడ రమేష్ (39)కు రెండు రోజుల జైలుశిక్ష విధించగా అతన్ని హుజురాబాద్ సబ్ జైలుకు పంపి, మిగతా 14 మంది వ్యక్తులకు కోర్టు రూ.10,500 జరిమానా విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సీఐ కోడూరి సుజాత తెలిపారు. అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనం నడిపిన ముగ్గురు వాహన దారులకు కోర్టు రూ.2500 జరిమానా విధించినట్లు సీఐ సుజాత వెల్లడించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే దేశ అభివృద్ధికి మార్గం సిపిఐ



**చేన్నూరు, ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) :** సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన,బీజేపీ ప్రజా వ్యతిరేక పాలనకు అంతం పలుకాలి - బద్లావ్ జరూరీ హై,ప్రజా పోరుయాత్ర శుక్రవారం చేన్నూరులోని కొత్త బస్టాండు వద్ద జెండా ఊపి ప్రారంభమై, ప్రధాన వీధుల మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు సాగి ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. పెరుగుతున్న నిత్యావసర ధరలను నియంత్రించాలని, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని, పంటలకు గిట్టుబాటు ధరపై చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాంగ బద్ధమైన ప్రజాస్వామ్య హక్కులను, విద్యా-వైద్య రంగాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్న ఆయన, ప్రజా ప్రయోజనాల కోసం సీపీఐ పోరాటాలను మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఇప్పకాయల లింగయ్య, నేన్నెల సమ్మయ్య, మిట్టపల్లి పౌలు, వనం సత్యనారాయణ, నక్క వెంకటస్వామి, ఇతర ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముువ్వన్నెలతో మురిసిన వరంగల్ నగరం...

**పోచమ్మ మైదాన్ నుండి రైల్వే స్టేషన్ వరకు ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర**

**ఉప్పొంగిన జాతీయ భావన... దేశభక్తికి ప్రతీకగా నిలిచిన తిరంగా యాత్ర**

**బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, జిల్లా అధ్యక్షులు గంట, మాజీ ఎమ్మెల్యే కొండేటి**



**మట్టెవాడ, ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ నగరం మువ్వన్నె ల జెండాలతో కళకళలాడింది. భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా యాత్ర దేశభక్తి స్ఫూర్తిని చాటుతూ ఘనంగా జరిగింది. ఈ యాత్రలో సుమారు 1500 వందల మంది విద్యార్థులు, యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేశభక్తులు ఉత్సాహంగా పాల్గొని జాతీ య జెండాలను చేతబూని ముందుకు సాగారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ ఎమ్మెల్యేలు కొండేటి శ్రీధర్, వన్నాల శ్రీరాములు ముఖ్య అతిథిగా పాల్గొని యాత్రను ఉత్సాహపరిచారు. జాతీయ జెండాలతో సాగిన హర్ ఘర్ తిరంగా యాత్రతో వరంగ ల్ నగర ప్రధాన వీధులు మువ్వన్నెల శోభను సంతరించుకున్నా యి. చిన్నారుల నుంచి యువత వరకు ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు. జాతీయ పతాకా లను చేతబూని విద్యార్థులు, యువత క్రమశిక్షణతో యాత్రలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. "భారత్ మాతాకీ జై... వందేమాతరం" అంటూ పాల్గొన్న వారు చేసిన నినాదాలతో వరంగల్ నగరం మారుమోగింది. దేశభక్తి గీతాలు, జాతీయ నినాదాలతో యాత్ర సాగుతుండగా ప్రజలు సైతం ఆసక్తిగా వీక్షిస్తూ జాతీయ జెండాకు గౌరవం తెలిపారు. పలుచోట్ల ప్రజలు యాత్రకు స్వాగతం పలుకుతూ దేశభక్తి భావాలను వ్యక్తం చేశారు.

### ప్రతి ఇంటిపై తిరంగా... ప్రతి హృదయంలో భారత్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం ఘనంగా నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా జిల్లా కన్వీనర్ మాచర్ల దీన్ దయాళ్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జలగం రంజిత్, రత్నం సతీష్ షా, నాయకులు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## సమ్మయ్య గౌడ్‌కు గౌడ సంఘం ఘన సన్మానం



**కేసముద్రం, ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) :** కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల నూతన అధ్యక్షుడిగా నియమితులైన చిలువేరు సమ్మయ్య గౌడ్‌ను గౌడ సంఘం నాయకులు, పెద్దలు ఘనంగా సత్కరించారు. శనివారం మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. సమ్మయ్య గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం పట్ల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక శుభాకాంక్షలు అందజేశారు. సమ్మయ్య గౌడ్ నాయకత్వంలో మండలంలో పార్టీ బలోపేతంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి జరుగుతుం దని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో గౌడ సంఘం ముఖ్య నాయకులు, పెద్దలు కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు బబ్బురి ఉప్పలయ్య, మోడం వెంకటేశ్వర్లు మెడి ఉపేందర్ తండ వెంకన్న, పుట్ట ప్రభాకర్, రాంపల్లి వెంకన్న,ఉమ్మగాని మల్లయ్య, చింతనూరి వెంకన్న, జోగు రవీందర్, గిరగాని వీరభద్ర, కదిరి సోమయ్య యాదగిరి,మెడి వెంకటేశ్వర్లు అర్పణపల్లి గౌడ సంఘం సోసైటీ అధ్యక్షుడు గంధసిరి యాకన్న తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మయ్య గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## రామప్పను సందర్శించిన బాదం ప్రవీణ్

### రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**వెంకటాపూర్, ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) :** వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో గల ప్రపంచ ప్రసిద్ధిగాంచి చరిత్ర పుటల్లో నిలవడంతో పాటు యూనెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని రైస్ మిల్లర్ అసోసి యేషన్ అధ్యక్షులు అధ్యక్షులు బాదం ప్రవీణ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్‌లు సాధారంగా ఆహ్వానించగా ఆయన రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేకాకుండా ఆయన పంచామృతలతో రామలింగేశ్వర స్వా మికి అభిషేకం నిర్వహించారు. అనంతరం అర్చకులు శాలువాతో సన్మానించి వారికి స్వామి వారి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారి ఎలగందుల మోహన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్‌లు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ గుండె పరీక్షలు చేయించుకోవాలి

### ప్రముఖ వైద్యులు అర్జున్‌రెడ్డి



**నర్సంపేట, ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) :** నర్సంపేట ప్రజలకు నాణ్యమైన గుండె వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో గ్రీన్ స్టార్ హాస్పిటల్‌లో యశోద హాస్పిటల్ సహకారంతో కార్డియా క్యాంపును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యశోద హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ ఎం.డి. కార్డియాలజిస్ట్ డాక్టర్ అర్జున్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గుండె జబ్బుల నివారణ, ముందస్తు జాగ్రత్తలు ఆధునిక చికిత్సా విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా క్యాంపుకు వచ్చిన రోగులకు గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు అందించారు. గుండె జబ్బులను ప్రారంభ దశలోనే గుర్తిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని డాక్టర్ అర్జున్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో గ్రీన్ స్టార్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా యశోద హాస్పిటల్ సహకారంతో మరిన్ని ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్డియా క్యాంపుకు ప్రజల నుంచి విశేష స్పందన లభించగా, పెద్ద సంఖ్యలో రోగులు హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. కార్యక్రమంలో వైద్యులు, డాక్టర్. ప్రవళిక డాక్టర్ శివాని డాక్టర్ క్రిస్టిన్ గ్రీన్ స్టార్ హాస్పిటల్ డైరెక్టర్లు శానబోయిన రాజకుమార్ గోనె యువరాజు బీరం నాగిరెడ్డి సుంకరి సంతోష్ రెడ్డి సాంబాజి నాయుడు శ్రీనివాస్ ఎండి జమాలుద్దీన్ సిబ్బంది, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



## భద్రకాళి దేవాలయంలో శ్రావణ మాస సందడి..

### భక్తి శ్రద్ధలతో ఓడి బియ్యం సమర్పణ

**మట్టెవాడ, ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి దేవాలయానికి పోటెత్తారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ఓడి బియ్యం పోసి అమ్మవారికి చీరలు సమర్పించారు. భక్తులు ఉదయం నుండి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లు, మంచినీరు, ప్రసాద వితరణ ఏర్పాట్లు ఈఓ శ్రీమతి రామల సునీత ఏర్పాటు చేశారు. శుక్రవారం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో తెలంగాణా రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ అండ్ ఎకౌంట్స్ అడిషనల్ డైరెక్టర్ శ్రీమతి పద్మజ తదితరులున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపచేశారు. పూజానంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందచేశారు.

## పిఆర్‌టియు నూతన మండల కమిటీ ఎన్నిక


### అధ్యక్షులుగా మార్త శ్రీనివాస్...ప్రధాన కార్యదర్శిగా బొల్లం రవి

**గీసుకొండ, ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) :** పిఆర్‌టియు. టి.ఎస్. గీసుగొండ మండలశాఖకు ఎన్నికలు జడ్.పి. హెచ్.ఎస్.ధర్మారం నందు జరిగాయి.ఈ ఎన్నికలలో ఏకగ్రీవంగా జడ్.పి.హెచ్.ఎస్.గొర్రెకుంటలో పనిచేయుచున్న మార్త.శ్రీనివాస్ మండలశాఖ అధ్యక్షులుగా, యు.పి.ఎస్.పోతరాజుపల్లి లో పనిచేయుచున్న బొల్లం రవి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు, అసోసియేట్ అధ్యక్షులుగా పింగిలి.రవీందర్ రెడ్డి,ఎన్.మాలతి,ఉపాధ్యక్షులుగా, యం.బాలారాజు, కె.శ్రీనివాసాచార్య, ఎస్.వసుధ, పి.రజని,కార్యదర్శులుగా సిహెచ్.విజేందర్ రెడ్డి, ఎం.శోభన్ బాబు, డి.కృష్ణవేణి పి.సంగీత ఎన్నికైనారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈ.రవీందర్ రెడ్డి,నకిరెడ్డి.మహేందర్ లు,ధర్మారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వై.సాంబయ్య,యం.డి.అబ్దుల్ రజాక్,జిల్లా మాజీ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ఉమామహేశ్వర్, యండి.అబ్దుల్ గఫార్ లు,రాష్ట్ర బాధ్యులు జి.వెంకట్ రావు,జోత్స్నప్రభ ఎన్నికల అధికారులుగా జి.విజయ్ కుమార్,మంగ.రాజన్న,జి.సురేష్,ఎ.రాజేష్,ఇంకాజిల్లా బాధ్యులు, మండల బాధ్యులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా బాధ్యులు మాట్లాడుతూ సి.పి.యస్.రద్దు చేసి ఓ.పి.ఎస్.ను కొనసాగించాలని,పెండింగ్లో ఉన్న డిఎ.లను ప్రకటించాలని, ఉద్యోగులకు వెంటనే పి.ఆర్.సి. అమలు చేయాలని,లేకుంటే 1 సెప్టెంబర్ 2026న ఇందిరాపార్కు వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడుతామని తెలిపారు.



## ఆవ గింజ"పై జాతీయ పతాకం!

### మైక్రో ఆర్టిస్ట్ కుసుమ లింగమూర్తి అద్భుత ప్రతిభ





**మట్టెవాడ, ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) :** సూక్ష్మ కళలో తనదైన ముద్ర వేస్తూ ఎన్నో అద్భుత కళాఖండాలను ఆవిష్కరిస్తున్న వరంగల్ నగరంలోని కాశిబుగ్గ సాయిగణేష్ కాలనీకి చెందిన మైక్రో ఆర్టిస్ట్ కుసుమ లింగమూర్తి మరోసారి తన ప్రతిభను చాటుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని "ఆవ గింజ"పై భారత జాతీయ పతాకాన్ని అత్యంత సూక్ష్మంగా చిత్రించి అందరినీ ఆకట్టుకున్నారు. లింగమూర్తి గతంలోనూ శనగపప్పు, బియ్యపు గింజలు, ద్రాక్షపండ్లు, పెసరపప్పు తదితర అతి చిన్న వస్తువులపై వివిధ ఆకృతులు, సందేశాలను చిత్రిస్తూ తన ప్రత్యేక ప్రతిభను చాటారు. ఇప్పుడు అంత కంటే సూక్ష్మమైనటువంటి "ఆవ గింజ"పై జాతీయ పతాకాన్ని చిత్రించి అతి చిన్న ప్రదేశం లోనూ అద్భుతమైన కళను ఆవిష్కరించి ఆయన ప్రత్యేకతగా నిలిచారు. కళను కేవలం అభిరుచిగా కాకుండా సామాజిక సందేశాలకు వేదికగా మలుచుకుంటున్న లింగమూర్తి సామాజిక కార్యకర్తగా కూడా పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్‌గా చేసి వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజానికి ఉపయోగపడే సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. సూక్ష్మ కళలో ఆయన ప్రతిభను గుర్తించిన పలు సంస్థలు గతంలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులతో సత్కరించాయి. ఆవ గింజపై జాతీయ పతాకాన్ని చిత్రించడం ద్వారా దేశభక్తి ని కళాత్మకంగా చాటిన లింగమూర్తిని పలువురు అభినందించారు.

# గణప సముద్రానికి గోదావరి జలాలు



గణపురం, ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) : వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో గణప సముద్రానికి సాగునీరు అందేలా రామప్ప చెరువు నుంచి గోదావరి జలాలను మళ్లించే చర్యలు చేపట్టాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అధికారులను ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యుత్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలపై సమీక్ష నిర్వహించారు. పట్టా పాస్‌బుక్కుల జారీ ప్రక్రియలో అర్హత కలిగిన ఒక్క రైతు కూడా నష్టపోకుండా క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించాలని తహసీల్దార్ అడ్లూరి రాజేశ్వర్‌రావును ఆదేశించారు. సాదాబైనామా ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతు సమస్యను పరిష్కరించాలని సూచించారు. నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించేలా పనిచేసే అధికారులను ఘనంగా సన్మానిస్తానని తెలిపారు. విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి: గ్రామాల్లో విద్యుత్ సమస్యలను సర్పంచులు అధికారుల దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించాలని విద్యుత్ ఏఈ వెంకటరమణను ఆదేశించారు. రోడ్డు నిర్మాణాలకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలు, మిషన్ భగీరథ పైప్‌లైన్లను మార్చేందుకు అవసరమైన ఎస్టిమేట్ కాపీలను అందజేయాలని సూచించారు. టెండర్ ప్రక్రియలోనే ఆ మొత్తాన్ని పొందుపరిచి రోడ్డు పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తయ్యేలా చూడాలని అన్నారు. నూతన రేషన్ కార్డుల మంజూరు నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే తెలిపారు. స్మార్ట్ కార్డు రూపంలో సిద్ధమైన కొత్త రేషన్ కార్డులను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల అవసరాలను గుర్తించి సర్పంచులతో సమన్వయం చేసుకుంటూ కార్యాచరణ రూపొందించాలని, గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని మండలస్థాయి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పిడి బాలకృష్ణ, పిఏసిఎస్ చైర్మన్ లు కన్నెబోయిన కుమార్ యాదవ్, గండ్ర సత్యనారాయణ రెడ్డి, తహశీల్దార్ అడ్లూరి రాజేశ్వర్ రావు, ఎంపీడీవో భాస్కర్, వ్యవసాయ శాఖ అధికారి దేశ బోయిన ఐలయ్య, మెడికల్ ఆఫీసర్ లు అనూష, స్వాతి, విద్యుత్ ఏఈ వెంకటరమణ, పీఆర్ ఏఈ నరేష్, వర్షిత, సర్పంచ్ లు కావటి రజిత రవీందర్, కటుకూరి రాధిక శ్రీనివాస్, పూజారి రాజేందర్, ఉడుత సాంబయ్య యాదవ్, భూక్య సమ్మయ్య,ఇంజపెల్లి శ్రీనివాస్, ఎలుక పెల్లి రమేష్,తోట రాకేష్, కొడారి హైమావతి ధనుంజయ్, విడిదినేని శ్రీలత అశోక్, చింతకుంట్ల సునీత శ్రీనివాస్, లక్ష్మి సాంబయ్య, ఉడిగే అరుణ్ కుమార్, నాగరాజు పాల్గొన్నారు.



## రైతులకు వావిలాకు కషాయం పంపిణీ

శాయంపేట, ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) : శాయంపేట మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో బీసీఐ రైతులతో వావిలాకు కషాయం తయారీ విధానం నేర్పి గ్రామంలోని బీసీఐ రైతులకు ప్రజ్వల్ ప్రతినిధి షేక్ గౌస్100 లీటర్లు వావిలాకు కషాయం పంపిణి చేశారు.ఈ సందర్భంగా వావిలాకు కషాయం ,దాని ఉపయోగాల గూర్చి స్థానిక మండల వ్యవసాయ అధికారి మార్క ప్రియదర్శిని మాట్లాడుతూ "ఎల్ నినో " ప్రభావం వల్ల రసం పీల్చు పురుగుల బెడద ఎక్కువగా ఉన్న కారణంగా రైతులకు దిగుబడి తగ్గే ప్రమాదం ఉన్నందున రైతులు ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు వాతావరణం మార్పులకు కారణమైయ్యే ఫర్టిలైజర్ ,పేష్టిసైడ్స్ తగ్గించుకోవాలని వాటి బదులుగా వావిలాకు కషాయం, వేప కషాయం, వర్మీకంపోస్ట్ లాంటివి వాడుకొని లాభాలను పొందాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాదారపు సరోజన, ఉపసర్పంచ్ దాసరి లక్ష్మారెడ్డి, ప్రజ్వల్ ఎఫ్ పి సి ఎల్ పి యు ఎం మానస, ఏ ఈ వో సానియా, నవయుగ సొసైటీ డైరెక్టర్ కర్రు ఆదిరెడ్డి, రైతులు సుధాకర్ రెడ్డి, ఆదిరెడ్డి, తిరుపతిరెడ్డి ,సమ్మిరెడ్డి ,కుమార్, రాజక్క, రఘోత్తం రెడ్డి, ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది డి. రవిచందర్, పోతు సునీల్ ,తరాల తిరుపతి, బైకని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వ పట్టివేత

### 5 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం- రవినగర్ లో సీసీఎస్ బృందం తనిఖీలు




గణపురం, ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) : గణపురం మండలంలోని రవినగర్ గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 5 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యాన్ని సీసీఎస్ పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనలో రవినగర్ గ్రామానికి చెందిన తుర్పాటి రాజశేఖర్ (30)ను అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సీసీఎస్ బృందం రవినగర్‌లో తనిఖీలు చేపట్టింది. ఈ సందర్భంగా రాజశేఖర్ అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని నిల్వ ఉంచిన ట్లు గుర్తించింది. అతని వద్ద ఉన్న సుమారు 5 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని, బియ్యాన్ని తదుపరి చట్టపరమైన చర్యల కోసం గణపురం పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, తరలించడం, విక్ర యించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## దళిత బహుజనుల ఐక్యత కోసం సామాజిక న్యాయ వేదిక



గణపురం, ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) : భూపాలపల్లి జిల్లా కమిటీ సమావేశాన్ని ఈ నెల 16న (ఆదివారం) నిర్వహించనున్నట్లు సామాజిక న్యాయ వేదిక జిల్లా కన్వీనర్ ఆకుల సుభాష్ ముదిరాజ్, అధికార ప్రతినిధి దామెరుప్పుల మధుస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కమిటీ సమావేశంలో దళిత, బహుజన వర్గాల సమస్యలు, సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం తదితర అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లాలో దళిత, బహుజన వర్గాలకు చెందిన జనాభా సుమారు 85 శాతం ఉన్నప్పటికీ, ఆయా వర్గాలకు తగిన స్థాయిలో పదవులు, రాజకీయ ప్రాతినిధ్యం దక్కడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దళిత బహుజన వర్గాల ఐక్యత, అధికారం కోసం సామాజిక న్యాయ వేదిక నిరంతరం పనిచేస్తోందన్నారు. ఈ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, దళిత బహుజన కుల సంఘాల ప్రతినిధులు, సామాజిక న్యాయంపై ఆసక్తి ఉన్న వారు సమావేశానికి హాజరై తమ విలువైన సలహాలు, సూచనలు అందించాలని వారు పిలుపునిచ్చారు. జిల్లా కమిటీ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు అన్ని వర్గాల ప్రతినిధులు సహకరించాలని కోరారు.

## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి

### రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మల్లయ్య



చిట్యాల, ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) : దేశం కోసం తన కుటుంబాన్ని త్యాగం చేసి భారత రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోను కేంద్ర ప్రభుత్వం ముద్రించే భారత కొత్త కరెన్సీ నోట్లపై ముద్రించాలని అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డు గ్రహీత ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకుడు గురుకుంట్ల కిరణ్ తో కలిసి మల్లయ్య మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ద్వారా నాటి నుంచి నేటి వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాల కొనసాగించడమే కాకుండా దేశవ్యాప్తంగా కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాంగంలో హక్కులు రిజర్వేషన్లు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప మహనీయుడన్నారు.

## బాధిత రైతుకు చెక్కు అందజేత



చిట్యాల, ఆగస్టు14 (పీపుల్స్ డైరీ) : టేకుమట్ల మండలంలోని బూర్నపల్లి గ్రామానికి చెందిన రైతు కొండ సారయ్య ఆవు ప్రమాదవశత్తు విద్యుత్ షాక్కు గురై మృతి చెందింది. ఈ ఘటనపై స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు రూ. 40 వేల నష్టపరిహారం మంజూరు చేశారు. శుక్రవారం రూ. 40 వేల విలువైన చెక్కును భూపాలపల్లి డీఈ పాపిరెడ్డి చిట్యాల ఏడిఈ సుందర్ కుమార్ టేకుమట్ల ఏఈ మణిదీప్ బూర్నపల్లి గ్రామ సర్పంచ్ డాక్టర్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్ రైతు సారయ్యకు అందజేశారు. బాధిత రైతుకు అధికారులు అండగా నిలిచినందుకుగాను బాధిత రైతు గ్రామస్తులు ప్రజాప్రతినిధులు విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు..

## విద్యార్థులు దేశభక్తిని కలిగి ఉండాలి

చిట్యాల, ఆగస్టు14 (పీపుల్స్ డైరీ) : యువ సమ్మేళన కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 19న నిర్వహించనున్న యువ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దేశం కోసం యువత దేశ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర అనే అంశంపై చిట్యాల టేకుమట్ల మొగుళ్ళపల్లి మండల స్థాయి ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవహ బుర్ర సదయ్య మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తిని కలిగి ఉండాలని క్రమశిక్షణ తో చదువుతూ స్వతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఉన్నతంగా ఉంటూ ఎలాంటి అసాంఘిక కార్యక్రమా లకు పాల్గొనకుండా దేశ అభివృద్ధిలో విద్యార్థులు తమ వంతు బాధ్యతగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చిట్యాల ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ ఏబీవీపీ తెలంగాణ ప్రాంత హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్ గారు నాయకులు బుర్ర అభిజ్ఞ గౌడ్ అవినాష్ మనోజ్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## నాలుగు గజాల జాగ కోసం ఇంత కక్ష సాధింపా?

### 60 ఏళ్లలో లేని అభివృద్ధిని 5 ఏళ్లలో చూపిన నేతపై కాంగ్రెస్ కుట్రలు?



నర్సంపేట, ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) : మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని బిఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నియోజకవర్గంలో మెడికల్ కాలేజ్ ముందు ప్రైవేట్ స్థలాన్ని కొనుగోలు చేసి ఒక దాత విగ్రహం కోసం స్థలాన్ని కేటాయించితే ఆ జాగాలో విగ్రహాన్ని నిర్మించితే కాంగ్రెస్ నాయకులు కుట్రపూరితంగా విగ్రహాన్ని తొలగించాలని కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు,నాలుగు గజాల స్థలం కోసం ప్రభుత్వం ఇంత దారుణమైన కుట్రలకు దిగడం హేయమైన చర్య అని ధ్వజమెత్తారు. ఈ మేరకు బిఆర్ఎస్ నాయకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి, అధికార పార్టీ నాయకులు చేపడుతున్న అక్రమ చర్యలపై వినతిపత్రం సమర్పించారు. 4 గజాల స్థలంపై కుట్రలు: నియోజకవర్గానికి ఎనలేని సేవ చేసిన నాయకుడిపై అభిమానంతో సొంత డబ్బులతో నాలుగు గజాల స్థలాన్ని కొనుగోలు చేసి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే... దానిని "అసైన్డ్ భూమి" అంటూ కాంగ్రెస్ నాయకులు రాజకీయ కుట్రలు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడి ఇమేజ్‌ను దెబ్బతీయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలు చేస్తోంది. నాలుగు గజాల స్థలం కోసం కక్ష సాధింపులు దిగడం వారి సంకుచిత మనస్తత్వానికి నిదర్శన మని అన్నారు.



### విగ్రహాన్ని ముట్టుకుంటే మా పోరాటం ఆగదు

అధికారాన్ని అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఈ అక్రమ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ విషయంలో కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బిఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు రాయడి రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, సుఖిని రాజేశ్వరరావు, సానబోయిన రాజ్ కుమార్ ,కాట్ల భద్రయ్య, వేములపల్లి ప్రకాష్ రావు, చెట్టుపల్లి మురళీధర్, ప్రజా ప్రతినిధులు , మాజీ ఎంపీపీలు జడ్పిటిసిలు తదితరులు పాల్గొన్నారు

## ముస్తాబవుతున్న పోచమ్మ ఆలయం

గోవిందరావుపేట, ఆగస్టు 14( పీపుల్స్ డైరీ) : మండల పరిధి పసర నాగారం గ్రామపంచాయతీలో 16వ తేదీ ఆదివారం పోచమ్మ బోనాల సందర్భంగా శుక్రవారం ఆలయం ముస్తాబు చేశారు. హైదరాబాదులో ఇతర ప్రాంతాల్లో ఆషాడమాసంలో పోలేరమ్మ బోనాలు చేయడం జరుగుతుంది, ఏజెన్సీ ప్రాంతంలో అనాది కాలం నుండి శ్రావణమాసంలో పోచమ్మ తల్లికి బోనాలుచేసి మొక్కలు చెల్లించుకోవడం జరుగుతుంది, పోచమ్మ తల్లికి ప్రథమంగా విశ్వబ్రాహ్మణ స్త్రీలు సలూపారం వండిఉదయం అమ్మవారికి నైవేద్యం చెల్లించడం జరుగుతుంది, అనంతరం గ్రామంలోని ప్రతి ఒక్కరు పోచమ్మ తల్లికి బోనాలు చేసిన నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకోవడం జరుగుతుంది,



బోనాల సందర్భంగా ముస్తాబవుతున్న పోచమ్మ ఆలయం

# ఆరుతడి పంటలపై రైతులకు అవగాహన ర్యాలీ

శాయంపేట, ఆగస్టు 14,(పీపుల్స్ డైరీ) : శాయంపేట మండలంలో ఈరోజు వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించేందుకు క్లస్టర్ స్థాయిలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. పెద్దకోడెపాక క్లస్టర్‌లో ఏ ఈ వో అన్వేష్, కొత్తగట్టు సింగారం క్లస్టర్‌లో ఏఈవో అక్షర, ప్రగతి సింగారం క్లస్టర్‌లో ఏ ఈ వో సానియా ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించగా, వ్యవసాయ అధికారి ప్రియదర్శిని పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు.

### ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో పంటల వైవిధ్యీకరణ

వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండటంతో పాటు, వరుస వర్షాల మధ్య ఎక్కువ విరామం ఉండే అవకాశం ఉన్నందున రైతులు పూర్తిగా వరిపైనే ఆధారపడకుండా ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.వరి పంటకు ప్రత్యామ్నాయంగా కంది, పెసర, మినుము, అలసంద వంటి పప్పుధాన్యాలు, నూనెగింజలు, జొన్న, రాగి, కొర్ర వంటి చిరుధాన్యాలను సాగు చేసుకోవాలని తెలిపారు.

### రసంపీల్చే పురుగుల నివారణకు తక్కువ ఖర్చు పద్ధతులు

వర్షాల మధ్య ఎక్కువ విరామం ఏర్పడినప్పుడు రసంపీల్చే పురుగుల ఉధృతి పెరిగి పంటలకు నష్టం కలిగే అవకాశం ఉన్నందున రైతులు తక్కువ ఖర్చుతో కూడిన సమగ్ర చీడపీడల యాజమాన్య పద్ధతులను పాటించాలని సూచించారు. బెండను ఎర పంటగా సాగు చేయడంతో పాటు, అవసరమైన చోట తెలుపు, నీలం రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.



### 7 రకాల వరి విత్తనాల వివరాల నమోదు

విశ్వవిద్యాలయాలు, పరిశోధనా కేంద్రాలు, ప్రైవేట్ రైతుల వద్ద నుంచి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు లేదా సొంత విత్తనంతో లేదా సూచించిన 7 వరి రకాలను సాగు చేస్తున్న రైతులు తమ పట్టాదారు పాస్‌బుక్ నంబర్ , విత్తన బిల్లులు ఉన్నట్లయితే వాటితో సంబంధిత ఏఈవోలను సంప్రదించి వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు.

### ఎరువుల విక్రయానికి సెంట్రల్ యాప్ ఫ్రేమ్‌వర్క్

ఆగస్టు 20, 2026 నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎరువుల విక్రయానికి సెంట్రల్ యాప్ ఫ్రేమ్‌వర్క్ అమల్లోకి రానుందని వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ విధానంలో ఫార్మర్ ఐ డి కీలకమైనందున ఇప్పటివరకు ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకోని రైతులు వెంటనే సంబంధిత ఏఈవోలను సంప్రదించి ఆగస్టు 20లోగా ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల వైవిధ్యీకరణ చేపట్టి నీటి వినియోగం సాగు వ్యయాన్ని తగ్గించుకోవాలని సూచించారు.

పీపుల్స్ డైరీ
వరంగల్
శనివారం, 15 ఆగస్టు 2026
సంపుటి : 18, సంచిక : 155


# ఖమ్మం జిల్లాను పర్యాటకంగా తీర్చిదిద్దాలి

## కలకోట పెద్ద చెరువు, మడుపల్లి, మధిర ట్యాంక్ బండ్ పర్యాటక అభివృద్ధి పురోగతి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్

**ఖమ్మం, ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) :** ఖమ్మం జిల్లాలోని సహజసిద్ధమైన నీటి వనరులు, చెరువులు, సరస్సులను పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి, జిల్లాను రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బోనకల్, మధిర మండలాల్లో జిల్లా కలెక్టర్ పర్యటించి వివిధ పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బోనకల్ మండలంలోని కలకోట పెద్దచెరువు వద్ద పర్యాటక అభివృద్ధికి మంజూరైన పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి ప్రతిపాదనలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మధిర మండలంలోని మడుపల్లి, మధిర ట్యాంక్ బండ్ ప్రాంతాలను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సందర్శించి, అక్కడ జరుగుతున్న పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్, టాయిలెట్ బ్లాక్ తదితర నిర్మాణ పనులను పరిశీలించి, నిర్మాణంలో ఉపయోగిస్తున్న సామగ్రి నాణ్యతను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ



పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నాణ్యతలో ఎలాంటి లోపాలు తలెత్తినా సహించేది లేదని స్పష్టం చేశారు. మధిర రివర్‌ఫ్రంట్ అభివృద్ధి పనులను ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా సమగ్రంగా, ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా అభివృద్ధి పనులను రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ... జిల్లాలో చేపట్టే ప్రతి పర్యాటక అభివృద్ధి కార్యక్రమం సహజ వనరుల పరిరక్షణకు అనుగుణంగా ఉండాలని అన్నారు. పర్యాటక అభివృద్ధి పేరుతో నీటి వనరులు, పర్యావరణానికి ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లాలో పర్యాటక రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. మధిర ట్యాంక్ బండ్ పర్యాటక అభివృద్ధిలో భాగంగా జి౦1 తరహాలో రెండు కాటేజీలు, రిసెప్షన్, కిచెన్--రెస్టారెంట్, విద్యుదీకరణ, టాయిలెట్ బ్లాక్ తదితర సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్మాణ పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ప్రర్యాటక ప్రాంతాల అభివృద్ధి ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా టూరిజం అధికారి బి. సుమన్ చక్రవర్తి, మధిర తహసీల్దారు రాంబాబు, బోనకల్ తహసీల్దారు, ఆర్అండ్‌బి, ఇరిగేషన్ శాఖల అధికారులు, ఇతర అధికారులున్నారు.



# మధిర అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలి

## రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) :** మధిర పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధిర పట్టణంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులు, వైరా చెరువుపై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు జరుగుతున్న ప్రాంతాలను సందర్శించి, ఇప్పటివరకు పూర్తయిన పనులు, నిర్మాణ పురోగతి, పనుల వేగం, ఉపయోగిస్తున్న నిర్మాణ సామగ్రి నాణ్యత తదితర అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంజూరు చేసిన పనులు లక్ష్యాలకు అనుగుణంగా కొనసాగాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ... మధిర పట్టణ అభివృద్ధిలో భాగంగా యూజీడీ పనులు పూర్తయితే పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితులు మరింత మెరుగుపడటంతో పాటు, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఇంజినీరింగ్ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తనిఖీలో కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీర్లు, తదితరులున్నారు.

# చైన్ స్నాచర్‌కు మూడేళ్ల ఆరు నెలలు జైలు శిక్ష : ఇన్స్పెక్టర్ మోహన్ బాబు

**ఖమ్మం, ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) :** ఒంటరిగా వెళ్లే మహిళలను లక్ష్యంగా చేసుకుని, వారి మెడలో ఉన్న బంగారు ఆభరణాలను బలవంతంగా లాక్కుని పారిపోయిన కేసులోని నిందితుడికి మూడవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ అర్వ ప్రవీణ్ గారు మూడేళ్ళ ఆరు నెలల జైలు శిక్ష విధించినట్లు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. ఖమ్మం నగరంలోని ఖానాపురం ప్రాంతానికి చెందిన వల్లభి లలిత, 58సం,, అనే మహిళ ఈ ఏడాది జనవరి 8 రాత్రి సమయంలో ఖమ్మం రైల్వే ఓవర్ బ్రిడ్జి ట్రంక్ రోడ్ సమీపంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి మెట్లు ఎక్కుతున్న సమయంలో, గుర్తుతెలియని వ్యక్తి ఆమె మెడలో ఉన్న సుమారు 20 గ్రాముల బంగారు పుస్తెలతాడును బలవంతంగా లాక్కొని పరారయ్యాడు. చోరీకి గురైన బంగారు పుస్తెలతాడు విలువ సుమారు రూ.60,000 ఉంటుందని బాధితురాలు ఖమ్మం 3 టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఖమ్మం 3 టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 55/2026, యు/ఏస్ 304(2) బిఎన్ ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితుడు ఈదరబోయిన సుమన్ 39 సం, వృత్తి ఆటో డ్రైవర్, లేబర్ కాలనీ, చింతల్, వరంగల్, స్వస్థలం పాండురం గాపురం, ఖమ్మంగా గుర్తించి అరెస్టు చేసి, న్యాయస్థానంలో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఖమ్మం లోని 3వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయస్థానం నందు మేజిస్ట్రేట్ అర్వ ప్రవీణ్ సాక్షుల/పంచుల వాంగ్మూలాల ఆధారంగా కేసు విచారణ అనంతరం నిందితుడిపై నేరం రుజువైనందున 3 సంవత్సరాల 6 నెలల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.30,000 జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 6 నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పు వెల్లడించారు. ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి, సాక్ష్యాధారాలను న్యాయస్థానంలో ప్రవేశపెట్టిన దర్యాప్తు అధికారి కే.సురేష్, సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఖమ్మం 3 టౌన్ పోలీస్ స్టేషన్, ప్రభుత్వ న్యాయవాది ఏస్.గాయత్రి, సీడిఓ వి.రామకృష్ణ, కోర్టు లైజన్ అధికారులు కే. శ్రీకాంత్, ఎస్ఐ, డి.నాగేశ్వరరావు, హెచ్సి లను ఖమ్మం పోలీస్ కమిషనర్ అభినందించారు.

# ఏఐఎస్‌ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడిగా పుట్ట లక్ష్మణ్ ఎన్నిక



**బోడుప్పల్, ఆగస్టు 14(పీపుల్స్ డైరీ) :** పీపుల్స్ డైరీ:ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షుడిగా తెలంగాణకు చెందిన విద్యార్థి నాయకుడు పుట్ట లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకి జిల్లాలో జరిగిన ఏఐఎస్‌ఎఫ్ 90వ వార్షికోత్సవ ముగింపు వేడుకల అనంతరం నిర్వహించిన జాతీయ కౌన్సిల్ సమావేశంలో ఆయనను జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా,మేడిపల్లి మండలం, బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడకు చెందిన పుట్ట లక్ష్మణ్ విద్యార్థుల సమస్యలపై సుదీర్ఘకాలంగా పోరాటాలు నిర్వహిస్తున్నారు. తొలుత ఘట్కేసర్ మండల అధ్యక్షుడిగా, అనంతరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా, జిల్లాల పునర్విభజన తర్వాత మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. 2022లో కొత్తగూడెంలో జరిగిన ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర మహాసభల్లో తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2026 ఫిబ్రవరి 18 నుంచి 20 వరకు నిజామాబాద్‌లో జరిగిన రాష్ట్ర మహాసభల్లో రెండోసారి రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తాజాగా ఆగస్టు 12-13 తేదీల్లో ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకిలో జరిగిన 90వ వార్షికోత్సవ ముగింపు వేడుకల సందర్భంగా జాతీయ కౌన్సిల్ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

### "ఉమ్మడి విద్యారంగ పరిరక్షణే ధ్యేయం"

జాతీయ ఉపాధ్యక్షుడిగా తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహిస్తానని పుట్ట లక్ష్మణ్ తెలిపారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం, ప్రైవేటీకరణ, కాషాయీకరణ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యార్థులను ఏకం చేసి ఉద్యమాలను ఉధృతం చేస్తామని అన్నారు. విద్యార్థులపై వేధింపులు,ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా ఏఐఎస్‌ఎఫ్ ఎప్పటికీ ముందువరుసలో ఉంటుందని పేర్కొన్నారు. పుట్ట లక్ష్మణ్ జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడంపై రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్‌ఎఫ్ నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, ప్రజాస్వామ్యవాదులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ..

**ఏన్కూర్. ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) :** దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏన్కూరు మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తిరంగా ర్యాలీ వైభవంగా సాగింది. స్థానిక ప్రధాన రహదారుల గుండా సాగిన ఈ ర్యాలీలో విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులు చేతుల్లో జాతీయ జెండాలు చేతబట్టి దేశభక్తి నినాదాలు చేయడంతో మండల కేంద్రం మువ్వన్నెల శోభతో మార్మోగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అమరవీరుల త్యాగఫలమే నేటి స్వేచ్ఛా భారత్ అని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వేడుకల్లో స్థానిక నాయకులు కొవ్వూరి నాగేశ్వరరావు, నంబూరి నాగేశ్వరరావు, యాస చంద్రరావు, కట్టా సాగర్ బాబు, మోడేబోయిన కృష్ణ, దేవిశెట్టి వెంకటకృష్ణ, బానోతు నరసింహారావు, మధు, సుజాత, గుగులోత్ ప్రవీణ్, కంభంపాటి రంగారావులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సర్పంచులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# నవోదయ విద్యార్థుల హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**కరకగూడెం, ఆగస్టు 14(పీపుల్స్ డైరీ) :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కరకగూడెం మండలంలో జవహర్ నవోదయ విద్యాలయం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. విద్యాలయ ప్రిన్సిపాల్ రత్తయ్య ఆధ్వర్యంలో విద్యార్థులు చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకొని ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటుతూ విద్యార్థులు ప్రధాన వీధుల గుండా త్రివర్ణ పతాకాలతో ముందుకు సాగారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రత్తయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, జాతీయ సమైక్యత భావాలను పెంపొందించాలని పేర్కొన్నారు. ర్యాలీలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థుల చేతుల్లో రెపరెపలాడిన జాతీయజెండాలతో కరకగూడెం వీధులు దేశభక్తి వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

# బోడుప్పల్ జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ

**బోడుప్పల్, ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) :** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సదర్ ల్యాండ్ గ్లోబల్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా,మంద సంజీవరెడ్డి చొరవతో సుమారు రూ.3 లక్షల నిధులతో పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వీలుగా స్టేజీపై రేకుల షెడ్డు నిర్మాణం చేపట్టడంతో పాటు విద్యార్థులకు ప్రత్యేక స్పోర్ట్స్ దుస్తులను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పీటీసీ,బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి,ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ హాజరై విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సుమారు రూ.3



లక్షల నిధులు కేటాయించిన సదర్ ల్యాండ్ గ్లోబల్ హెల్త్ కేర్ సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్త చక్రపాణి గౌడ్, శ్రీధర్ గౌడ్,మైసగళ్ల శ్రీకాంత్,ఉప్పరి విజయ్,సదర్ ల్యాండ్ వైస్ ప్రెసిడెంట్ వీర రాఘవన్,శివ బాల శ్రీనివాస్,మారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి,పాఠశాల రిటైర్డ్ హెడ్‌మాస్టర్ రవికుమార్,హెడ్‌మాస్టర్ అశోక్ కుమార్, ఉపాధ్యాయులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోవింద్ సెంటర్‌లో మున్సిపల్ వెండర్ షాపులను లీజుకు ఇవ్వాలి : సీపీఎం

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) :** గోవింద్ సెంటర్‌లోని మున్సిపాలిటీకి చెందిన పాత కూరగాయల షాపుల స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని సీపీఎం నాయకులు కోరారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మున్సిపల్ స్థలాన్ని లీజుకు ఇచ్చి, షాపులను అర్హులైన వారికి కిరాయికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ సందీప్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గోవింద్ సెంటర్‌లోని పాత కూరగాయల షాపులు ఉన్న మున్సిపల్ స్థలాన్ని కబ్జాలకు గురికాకుండా రక్షించాలని, అలాగే ఇల్లందు పట్టణంలోని అన్ని మున్సిపల్ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు ఎస్.ఏ. నబీ, మండల పార్టీ కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్, మండల నాయకులు షేక్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యార్థులకు చేయూత

## ఆదర్శంగా నిలుస్తున్న దాతలు



**ఏన్కూరు, ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చేయూతనిస్తూ దాతలు ఆదర్శంగా నిలుస్తున్నారు .మండల పరిధిలోని తిమ్మారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు సిరిపురపు రామారావు గత 15 సంవత్సరాల నుంచి ప్రతి ఏటా పదివేల రూపాయలు నగదును అందజేస్తూ, స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధిస్తున్న విద్యార్థులకు ఈ నగదును అందజేస్తున్నారు. సిరిపురపు రామారావు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగారు. సింగరేణిలో అడిషనల్ జనరల్ మేనేజర్ గా రిటైర్ అయ్యారు. తన సొంత ఊరిలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ నగదును ప్రతి ఏటా ఆగస్టు 15న విద్యార్థులకు ఆయన అందజేస్తున్నారు. ఇదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మోత్కూరి వెంకటేశ్వరరావు,పూర్వ విద్యార్థులు 6 లక్షల రూపాయలను సేకరించి, బ్యాంకులో డిపాజిట్ చేసి, వీటిపై వచ్చే వడ్డీని పదవ తరగతిలో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు అందజేస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

# డిసెంబర్ నాటికి వంద పడకల ఆస్పత్రి నిర్మాణం పూర్తి కావాలి

**ఇల్లెందు (భద్రాద్రి కొత్తగూడెం) ఆగస్టు 14 (పీపుల్స్ డైరీ) :** ఇల్లెందు పట్టణంలో రూ.37.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణ పనులు ఈ డిసెంబర్ నాటికి పూర్తి కావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఇల్లెందులో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి నిర్మాణ పనుల పరిశీలనతో పాటు ఇల్లందు చెరువులో నీటి నిల్వలు, సుందిమళ్ల టీజీడబ్ల్యూఆర్ఎస్ పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు అందుతున్న విద్య, వసతి, భోజనం, మౌలిక వసతులను పరిశీలించారు. సంబంధిత అధికారులతో ఆయా అంశాలపై సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. నూతన వంద పడకల ఆస్పత్రి అందుబాటులోకి వస్తే ఇల్లెందు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. నిర్మాణ సంస్థ, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఇదే క్రమంలో ఇల్లెందులపాడు మంచినీటి చెరువును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. చెరువులోని ప్రస్తుత నీటిమట్టం, నీటి నిల్వ, పూర్తి స్థాయి నీటిమట్టం, గరిష్ట నీటిమట్టం, రోజువారీ తాగునీటి అవసరాలకు వినియోగిస్తున్న నీటి పరిమాణం, నీటి డిశ్చార్జ్ తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యా సంస్థల పనితీరుపై



దృష్టి సారించిన కలెక్టర్, ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని సుందిమళ్ల టీజీడబ్ల్యూఆర్ఎస్ పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్య, వసతి, భోజనం, మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి పాఠశాలలో అందుతున్న సదుపాయాలు, విద్యాబోధన, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, వసతి, భోజనం తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల్లో పఠన అలవాట్లు, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందేలా అందుబాటులో ఉన్న సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించేలా చూడాలని సూచించారు.



పాఠశాల భవనంలో వర్షాకాలంలో లీకేజీ సమస్యతో పాటు భోజనశాలలో కూడా లీకేజీలు ఉన్నాయని ప్రధానోపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సమస్యల పరిష్కారానికి అవసరమైన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి పంపించాలని అధికారులను ఆదేశించారు. ఆయా కార్యక్రమాల్లో కలెక్టర్ వెంట తాసిల్దార్ ఖాసీం, ఎంపీడీవో ధన్సింగ్, మున్సిపల్ కమిషనర్ సందీప్, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్, హర్షవర్ధన్, ప్రధానోపాధ్యాయులు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com